E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA   సంపుటి : 01   సంచిక : 138 ఆదివారం, ఏప్రిల్ 26, 2026   ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్   పేజీలు: 08   వెల :05/-

### డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన

## 47 మంది మావోయిస్టులు



**హైదరాబాద్:** తెలంగాణ పోలీసుల ముందు మరోసారి భారీగా మావోయిస్టులు లొంగిపో యారు. హైదరాబాద్‌లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 47 మంది మావోయిస్టులు లొంగిపోయారు. అందులో దండకారుణ్య సౌత్‌జోన్‌కు చెందిన కీలకమైన నాయకులు హేమ్లా ఐతు అలియాస్ విజ్జా, పోడియం లచ్చు అలియాస్ మనోజ్ కూడా ఉన్నారు. మావోయిస్టులు 32 తుపాకులు, 515 తూటాలను పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ సౌత్ బస్తర్, దండకారణ్య సౌత్ డివిజన్‌కు చెందిన కీలకమైన వారు లొంగిపోయారని వెల్లడించ ారు. సరెండర్ అయిన వారిలో తెలంగాణ వాళ్లు ఎవరూ లేరన్నారు. సరెండర్ అయిన వారికి రూ.1.20 కోట్ల పునరావాస ప్యాకేజీ అందిస్తామని చెప్పారు. అదనంగా కేంద్రప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహం కూడా అందిస్తామన్నారు. అలాగే వీరికి హెల్త్ కార్డులను కూడా అందజేస్తామన్నారు. ఇప్పటి వరకు 250 మంది మావోలు లొంగిపోయారు : తెలంగాణ పునరావాస విధానానికి ఆకర్షితులై 47 మంది మావోయిస్టులు రాష్ట్రంలో లొంగిపోయారని డీజీపీ తెలిపారు. లొంగిపోయిన వారికి మొత్తం రూ.1.5 కోట్ల రివార్డు ఉందన్నారు. ఒక్కొక్కరికి రూ.25,000 తక్షణ సహాయం చేస్తున్నామని వివరించారు. కీలక నాయకత్వం లొంగిపోయవడంతో మావోయిస్టు నిర్మాణం పూర్తిగా బలహీన పడిందన్నారు. 2026లో ఇప్పటి వరకు 260 మంది మావోలు లొంగిపోయారన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 238 తుపాకులను స్వాధీనం చేసుకున్నట్లుగా శివధర్ రెడ్డి చెప్పారు.

### కొత్త రాజకీయ పార్టీ ప్రకటించిన కవిత

## టీఆర్ఎస్ గా నామకరణం

**మేడ్చల్ జిల్లా :** మునీరాబాద్ వేదికగా నూతన రాజకీయ పార్టీ ఆవిర్భవించింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీని ప్రకటించారు. పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేసినట్లు ఆమె వెల్లడించారు. నేడు పార్టీ ప్రకటన నేపథ్యంలో ఉదయం ఇంట్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించిన కవిత, తన భర్త, కుటుంబ సభ్యుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఉదయం పది గంటలకు మునీరాబాద్ సమీపంలోని ఓ కన్వెన్షన్ హాల్?లో రాజకీయ పార్టీ ఆవిర్భావ సభ జరిగింది. పార్టీ పేరు ప్రకటన సహా జెండా, ఎజెండాను కవిత వెల్లడించారు. అంతకుముందు గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం పార్టీ ఆవిర్భావ సభకు హాజరయ్యారు. అమరవీరుల కుటుంబాలతో పాటు ఉద్యమకారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అన్ని జిల్లాల నుంచి సభకు జనాన్ని సమీకరించారు. ఆవిర్భావ సభకు హాజరైన కార్యకర్తలు, అతిథులకు 35 రకాల తెలంగాణ రుచులతో భోజనాలు ఏర్పాటు చేశారు. ఇది నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్తు రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన ప్రజల ముందుకు వచ్చింది. మా పనితీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు, రాజకీయ అధికారం ఉండాలి. రాజకీయ అధికారం తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా, ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. ఉద్యమం నుంచి సస్పెండ్? వరకు : తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన కవిత, తెలంగాణ జాగృతి పేరిట వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. 2014లో నిజామాబాద్ నుంచి టీఆర్?ఎస్? తరఫున లోక్‌సభకు ఎన్నికైన ఆమె, 2018లో ఓటమి పాలయ్యారు. అనంతరం రెండు దఫాలు నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్, బెయిల్ తదనంతర పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు, విధానాలతో కవిత విభేదిస్తూ వస్తున్నారు. నేతలు, పార్టీపై బహిరంగ విమర్శలు చేయడంతో 2025 సెప్టెంబర్ 2న ఆమెను పార్టీ సస్పెండ్ చేసింది. ఆ మరుసటి రోజే బీఆర్ఎస్ పార్టీకి, శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేశారు. అన్ని వర్గాల కోసం పని చేస్తాం : జాగృతి జనం బాట పేరిట క్షేత్రస్థాయిలో పర్యటించిన కవిత, కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తామని మార్చి 27న శ్రీరామనవమి సందర్భంగా అధికారిక ప్రకటన చేశారు. సర్వోదయ, సామాజిక తెలంగాణ లక్ష్యంగా రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అందరికీ ఫలాలు అందట్లేదని, ప్రజల ఆశయాలు నెరవేరడం లేదంటున్న కవిత, అన్ని వర్గాల కోసం పని చేస్తామని చెప్పారు. అమరవీరుల ఆశయాల సాధన కోసం పని చేస్తామని, ఉద్యమకారులను కలుపుకొని పోతామని కవిత చెప్పారు. వివిధ ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, భావ సారూప్యత కలిగిన రాజకీయ పార్టీలతో కలిసి పని చేస్తామని వెల్లడించారు.




### ఏపీలో పెట్రోల్, డీజిల్ కొరతతో

## బంకులు క్లోజ్.



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇందన కొరతతో పెట్రోల్ బంక్‌లు మూతపడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ల్లో పెట్రోల్, డీజిల్ కొరతపై ఆరా తీశారు. ఈ సమస్యను పరిష్కరించాలని సీఎస్ సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ అధికారుల్ని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి సమన్వయం చేసు కుని ఇంధన కొరత లేకుండా చూడాల న్నారు. అవసరమైతే పెట్రోల్ బంకుల యజమా నులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో అధికారులు మాట్లాడారు.. స్టాక్ లేని పెట్రోల్ బంకుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టాక్ విషయంలో సమస్యలు ఉన్న డీలర్లు 1967 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని.. వివరాలను అందజేయాలని సూచించారు. ఆయిల్ కంపెనీలు 10శాతం అదనంగా ఇంధనం సరఫరా చేసేందుకు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఇటు పెట్రోల్ డీలర్ల నుంచి అసోసియేషన్ ప్రతినిధులు వివరాలు సేకరిస్తున్నారు. పౌరసరఫరాలశాఖ కమిషనర్‌కు నివేదిక సమర్పించాలని భావిస్తున్నారు. ఇకపై ఇంధన కొరత ఉండదని చెబుతున్నారు. గత రెండు, మూడు రోజులుగా రాష్ట్రంలో ఇంధన కొరత కనిపిస్తోంది. కొన్ని జిల్లాల్లో పెట్రోల్ బంకులు మూతపడ్డాయి.. ముఖ్యంగా డీజిల్ కొరత కారణంగా ఇబ్బందులు ఎదురయ్యాయి.. బంకులు మూసివేయడంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేశారు. రబీ కోతల సమయం కావడంతో డీజిల్ దొరక్క వరికోత యంత్రాలకు ఆటంకం కలిగింది.

### ఆర్టీసీ విలీనం గురించి

## ఎన్నికల అజెండాలో పెట్టాం




**హైదరాబాద్ :** టీజీఎస్ఆర్టీసీ విలీనం గురించి ఎన్నికల అజెండాలో పెట్టామన్న తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇన్నాళ్లు వేచిచూడాల్సి వచ్చిందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్య పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ విలీన ప్రక్రియ పూర్తి చేస్తాం : ప్రేరేపితం వల్లనో మరిదేని వల్లనో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెకు దిగారన్న పొన్న ప్రభాకర్ అంత పెద్ద వ్యవస్థపై నిర్ణయాన్ని కొన్ని గంటల్లో తీసుకునేది కాదని అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై నిర్ణయం తీసుకున్నామని, విలీనంపై విధివిధానాల కోసం ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామని, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులతో చర్చించి విలీన ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సిబ్బందిని వేధిస్తే ఊరుకోం : ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతి విషయంలో కొన్ని పార్టీలు శవరాజకీయం చేశాయని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వం చర్చలకు తావులేకుండా నిరంకుశంగా వెళ్లారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం మాత్రం చర్చలు జరిపి సానుకూలంగా స్పందించిందని కొనియాడారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి వెళ్లిపోయిందని, కార్మికులు అడిగినంత ఇవ్వాలని తమకు ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితి వల్ల ఇవ్వలేని పరిస్థితి అని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మరోసారి స్పష్టం చేశారు. ఆర్టీసీ సిబ్బందిని పైఅధికారులు వేధిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కవిత పార్టీతో మాకు ఇబ్బంది లేదు : కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్?)'పై ఈ సందర్భంగా స్పందించారు. కవితకు అభినందనలు తెలుపుతూ, టీఆర్ఎస్?కు స్వాగతం పలుకుతున్నామని తెలిపారు. రాజకీయ పార్టీ పెట్టుకుంటే తమకు ఇబ్బంది లేదని ఆయన స్పష్టం చేశారు. ఒక పార్టీ నేత ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే బాగుంటుందని సూచించారు. పార్టీ ప్రకటించిన తొలిరోజే సీఎం రేవంత్ రెడ్డిని దూషించటం సరికాదని హితువు పలికారు. "ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతి విషయంలో కొన్ని పార్టీలు శవరాజకీయం చేశాయి. గత ప్రభుత్వం చర్చలకు తావులేకుండా నిరంకుశంగా వెళ్లారు. ఈ ప్రభుత్వం మాత్రం చర్చలు జరిపి సానుకూలంగా స్పందించింది. ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. ఆర్టీసీ సిబ్బందిని పైఅధికారులు వేధిస్తే ఊరుకునేది లేదు. కవితకు అభినందనలు. టీఆర్ఎస్?కు స్వాగతిస్తున్నాం. ఒక పార్టీ నేత ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే బాగుంటుంది. పార్టీ ప్రకటించిన తొలిరోజే సీఎం రేవంత్ రెడ్డిని దూషించటం సరికాదు"

## ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనకు ముహూర్తం ఫిక్స్

**- అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**



**హైదరాబాద్, ఏప్రిల్ 25 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు ఉండే అవకాశముంది. ఈ పర్యటనలో ప్రధానంగా ఉండొచ్చని సమాచారం. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

### మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక

## వ్యాపారాలపై దృష్టి పెట్టాలి



**హైదరాబాద్, ఏప్రిల్ 25 :** మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. త్వరలో మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహిళల విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. (శనివారం ం) బీఆర్‌కే భవన్‌లో సెర్ప్ డైరెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం, 'అమ్మకు అక్షరమా ల', సెర్ప్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించా రు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి మహిళా అక్షరాస్యురాలిగా ఉండ టమే తమ ప్రభుత్వ లక్ష్మని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. 5,239 గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణ పనులు ఊపందుకున్నాయని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని వీఓ భవనాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ పనులను వేగవంతం చేస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది మరో 5,000 వీఓ భవనాలను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. 'అమ్మకు అక్షరమాల' ద్వారా ఇప్పటివరకు 6.5 లక్షల మహిళలకు అక్షరజ్ఞానం కల్పించామని వెల్లడించారు. త్వరలో మరో 6.5 లక్షల మహిళలకు గ్రామాల్లోనే విద్యాబోధన కల్పిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘాలు. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతల నిరోధంలో ముందుండాలని పిలుపునిచ్చారు. మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. టీనేజ్ బాలికల కోసం స్నేహా సమ్మర్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. లైఫ్ స్కిల్స్, భద్రత, సైకిల్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడుతామని.. ఈ కార్యక్రమాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు.

## అసంపూర్తిగా మిగిలిపోయిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తున్నాం



**హైదరాబాద్:** బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. వచ్చే 50 రోజుల్లో సదాబైనామా అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు.

### మే 1 నుంచి ప్రభుత్వ నిర్వహణలోకి రానున్న

## హైదరాబాద్ మెట్రో



హైదరాబాద్ మెట్రో రైలు విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మే 1 నుంచి ప్రభుత్వ నిర్వహణలోకి హైదరాబాద్ మెట్రోరైలు రానుంది. ఈమేరకు హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణకు ప్రభుత్వం కమిటీ వేసింది. సీఎస్ రామకృష్ణారావు ఛైర్మన్‌గా మెట్రోరైలు కమిటీ ఏర్పాటు చేయగా హెచ్ఎంఆర్ఎల్ నిర్వహణకు 10 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. హెఎంఆర్ఎల్ ఎండీగా ఐఏఎస్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్ బాధ్యతలు తీసుకోనున్నారు. హెచ్ఎంఆర్ఎల్ డైరెక్టర్లుగా జయేశ్‌రంజన్, వికాస్‌రాజ్, సందీప్ కుమార్ సుల్తానియా, శివధర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, జితేశ్ వి.పాటిల్ ఉండగా హెచ్ఎంఆర్ఎల్ జాయింట్ ఎండీగా శివేంద్రప్రతాప్ నియామకమయ్యారు. మెట్రో ఈక్విటీ కొనుగోలుకు రూ.13,615కోట్లు కావాలి : ఈ నెలాఖరులోగా(ఏప్రిల్) హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు స్వాధీనానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చకచకా అడుగులు వేస్తోంది. ఈ మేరకు మొదటి దశ స్వాధీనానికి అవసరమైనటువంటి ప్రక్రియకు సంబంధించి జీవో నం.127ను మెట్రోపాలిటన్ ప్రాంతం, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్ శుక్రవారం జారీచేశారు. ఎల్అండ్‌టీకి ఉన్న 100 శాతం ఈక్విటీ వాటా కొనుగోలు చేయడం, ఐఆర్ఎఫ్‌సీ నుంచి లోన్, ఒప్పందాల అమలు, ఇతర అంశాలతోపాటు కేబినెట్ సబ్‌కమిటీ చేసిన సిఫార్సులతో హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) ఎండీ పలు ప్రతిపాదనలు చేశారు. వీటిపై గురువారం కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాల మేరకు తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## కూనూరు హైస్కూల్‌లో వేసవి క్రీడా శిబిరం ప్రారంభం







**తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్ ఏప్రిల్ 25**
జనగామ జిల్లా జఫర్గఢ్ మండలం కూనూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థి క్రీడాకారుల కోసం వేసవి క్రీడా శిక్షణా శిబిరం శనివారం ప్రారంభమైంది.ఏప్రిల్ 25 ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరం 15 రోజుల పాటు కొనసాగనుంది అని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ తెలిపారు.జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదెపాక అయోధ్య ఆదేశాలు, ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ కోశాధికారి కాటంరాజు రెడ్డి సలహాల మేరకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రారంభ రోజున సుమారు 30 మంది విద్యార్థులతో బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ ప్రారంభించామని, అలాగే వాలీబాల్, సెపక్ టక్రా వంటి క్రీడల్లో కూడా శిక్షణ అందిస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ పర్వాజ్ మాట్లాడుతూ శిబిరం నిర్వహణకు సహకరించిన అసోసియేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్, వాలీబాల్ ఇన్స్ట్రక్టర్ చందా సాంబరాజులను ప్రత్యేకంగా అభినందించారు.

## సూరారం:అంగన్వాడీ-2లో గ్రాడ్యుయేషన్ డే ఉ ఘనంగా అన్నప్రాశన వేడుకలు





**తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్ ఏప్రిల్ 25** జనగామ జిల్లా జఫర్గఢ్ మండలం సూరారం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం-2లో చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే మరియు అన్నప్రాశన కార్యక్రమాలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎం. ప్రభాకర్, ఉప సర్పంచ్ కె. పద్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ టీ. అనిత ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.అంగన్‌వాడి టీచర్ పర్వీన్ సుల్తానా, ఆయా టీ. ఉపేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చిన్నారులు రంగురంగుల దుస్తుల్లో హాజరై సందడి చేశారు.ప్రీ-స్కూల్ విద్యను పూర్తి చేసిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు అసెస్‌మెంట్ కార్డులను పంపిణీ చేసి, వారి అభివృద్ధి, నేర్చుకున్న నైపుణ్యాలపై తల్లిదండ్రులకు వివరించారు. అలాగే అన్నప్రాశన కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు మొదటి సారిగా ఘనాహారం అందించి, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఆశీస్సులు అందించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ టీ. అనిత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. చిన్నారుల మొదటి ఐదేళ్లు ఎంతో కీలకమని, ఈ దశలో సరైన పోషకాహారం, ప్రాథమిక విద్య ఎంతో అవసరమని వివరించారు.గ్రామ సర్పంచ్ ఎం. ప్రభాకర్ మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల సమగ్ర అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ఉప సర్పంచ్ కె. పద్మ కూడా తల్లిదండ్రులు పిల్లల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

## స్పృజనాత్మకతకు వేదికగా "సమ్మర్ థియేటర్ యాక్టింగ్ వర్క్ షాప్"



**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 25**
నటనపై ఆసక్తి ఉన్నవారికి, తమలోని ప్రతిభను మెరుగుపరుచుకోవాలనుకునే వారికి అద్భుతమైన అవకాశంగా "సమ్మర్ థియేటర్ యాక్టింగ్ వర్క్ షాప్" అందుబాటులోకి రానుంది. సుందరయ్య విజ్ఞాన కేంద్రం మరియు సింగపంగ థియేటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ వర్క్‌షాప్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నేడు బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది.ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్వికె కార్యదర్శి ఎస్. వినయ్ కుమార్ మాట్లాడుతూ, కళ అనేది కేవలం వినోదం మాత్రమే కాదని, అది సమాజ మార్పుకు శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. యువత మరియు పిల్లల్లో క్రమశిక్షణతో కూడిన నటనను పెంపొందించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు.తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నాటకం అనేది సమాజాన్ని చైతన్యపరిచే శక్తి కలిగిన కళ అని, ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు కళల ప్రాధాన్యతను మరింత విస్తరింపజేస్తాయని అన్నారు.వర్క్‌షాప్ నిర్వాహకుడు సింగపంగ ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ శిక్షణా కార్యక్రమం మే 4, 2026 నుండి ప్రారంభమై 15 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఇవ్వబడుతుంది.కార్యక్రమ వేదికగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి హైదరాబాద్ ఎంపిక చేయబడింది.ఈ వర్క్‌షాప్ ప్రత్యేకత ఏమిటంటే వయోపరిమితి లేకుండా పిల్లల నుంచి పెద్దల వరకు ఎవరైనా పాల్గొనవచ్చు.శిక్షకుడిగా వ్యవహరించనున్న సింగపంగ ప్రభాకర్ (ఎం.ఎ పిహెచ్డి) మాట్లాడుతూ, రంగస్థల మరియు సినిమా నటనలో మెళకువలు, డైరెక్షన్, రచన వంటి అంశాలపై సమగ్ర శిక్షణ అందిస్తామని తెలిపారు. యువ పురస్కార గ్రహీతగా తన అనుభవంతో శిక్షణార్థులను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ వర్క్‌షాప్ పట్ల ఆసక్తి ఉన్నవారు వెంటనే నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.మరిన్ని వివరాలకు: 9951190564 ఫోన్ నెంబర్ ను సంద్రించగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంధ్య, గౌతమి, ఉదయ్, హరింద్ర పాల్గొన్నారు.

## నారాయణగిరి గ్రామంలో చట్టాలపై అవగాహన సదస్సు -- సమాజ చైతన్యానికి కీలక అడుగు







**ధర్మసాగర్ (తెలుగు గళం) ఏప్రిల్ 25**
ధర్మసాగర్ మండలంలోని నారాయణగిరి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో చట్టాలపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పుట్ట రేణుక కుమార్ , వల్లేపురెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సదస్సుకు హనుమకొండ కోర్టు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జి. రామలింగం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు చట్టాలపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని తెలిపారు. చట్టాలపై సరైన అవగాహన ఉంటేనే వ్యక్తులు తమ హక్కులను రక్షించుకోవడంతో పాటు, సమాజంలో న్యాయం నిలబెట్టగలరని అన్నారు.అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. అనూష మాట్లాడుతూ మహిళల హక్కులు, బాల్య వివాహాల నిరోధక చట్టాలు, గృహ హింస నిరోధక చట్టాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ముఖ్యంగా బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, వాటిని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అడ్వకేట్ సొల్లేటి రామకృష్ణ మాట్లాడుతూ న్యాయ సేవలను ప్రజలకు చేరువ చేయడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉచిత న్యాయ సలహాలు, చట్టాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.సర్పంచ్ పుట్ట రేణుక కుమార్ మాట్లాడుతూ గ్రామంలో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తామని తెలిపారు.గ్రామస్థులు చట్టాలను గౌరవించి, సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ సదస్సులో పోలీసులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరగా చట్టాలపై ప్రజల్లో చైతన్యం పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావాలని అధికారులు కోరారు.

## బీఆర్ఎస్ నాయకుల విమర్శలు సిగ్గుచేటు- కాంగ్రెస్ సీనియర్ లీడర్ కొలిపాక సతీష్



**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఏప్రిల్ 25**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్టీసీ ఉ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వేగంగా పరిష్కరించిందని, కేవలం 13 గంటల్లోనే కార్మికులతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, సంఘాల ఎన్నికలు నిర్వహించడం, 11 శాతం పీఆర్సీ ప్రకటించడం వంటి కీలక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్టీసీ కార్మికులు దాదాపు 55 రోజుల పాటు ఆందోళనలు చేపట్టినా, వారి సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. ఆ సమయంలో సుమారు 35 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను గుర్తు చేస్తూ, ఆ మరణాలకు అప్పటి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు.కార్మికులతో చర్చలు జరపకపోవడం, సమ్మెలో పాల్గొన్న వారిపై కేసులు పెట్టించడం, మహిళా కార్మికులపై కూడా లాఠీచార్జ్ చేయించడం వంటి చర్యలను తీవ్రంగా ఖండించారు.ఇప్పుడేమో అదే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని, రాజకీయ లాభం కోసం చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ పొన్న రవి, సోషల్ మీడియా ఇంచార్జ్ మామిడ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రమేష్, గట్టు కోటి, జంపాల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఖలీమ్, గట్టు శివ, తాళ్లపల్లి కుమార్, గట్టు రంజిత్, ఏలీయా, వీరస్వామి, సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శివునిపల్లిలో దొంగతన ప్రయత్నం... ఒకరు అరెస్ట్, మరొకరి కోసం గాలింపు

**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 25**
జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలో నిన్న (ఏప్రిల్ 24) జరిగిన దొంగతన ప్రయత్నం కేసులో ఒక నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రామానికి చెందిన నీల శ్రీకాంత్ ఇంట్లోకి ఇద్దరు వ్యక్తులు చొరబడి దొంగతనానికి యత్నించగా, అదే సమయంలో ఇంటి యజమాని రావడంతో వారు అక్కడి నుంచి పరారయ్యారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఘనపూర్ పోలీసులు, శనివారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని విచారించారు.అతను ధనకొండ్ల శశాంక్ (తండ్రి మురళి), రాజేంద్రనగర్ నివాసి అని గుర్తించారు. పోలీసుల విచారణలో శశాంక్, తనతో పాటు పొన్నబోయిన మనోహర్ కలిసి దొంగతనానికి ప్రయత్నించినట్లు ఒప్పుకున్నాడు.ఇంకా, గ్రామస్తులు గుర్తు పడతారనే భయంతో నిన్న రోజంతా ఊరి చివర చెట్ల కింద దాక్కుని, ఈరోజు హైదరాబాద్ వెళ్లేందుకు బయటకు రాగానే పోలీసులు పట్టుకున్నట్లు తెలిపాడు.కాగా మరో నిందితుడు మనోహర్ ఘటన రోజే రైలులో హైదరాబాద్‌కు పారిపోయినట్లు సమాచారం.శశాంక్‌ను శనివారం రోజు రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం ఘన పూర్ ఎస్హెచ్ఓ ఆదేశాల మేరకు ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం గాలింపు చర్యలు చేపట్టింది.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే మలేరియా దూరం: వర్ధన్నపేట ర్యాలీలో వైద్యులు



**తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/ఏప్రిల్ 25**
వరంగల్ జిల్లా:ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ చంద్ర,సబ్ యూనిట్ ఆఫీసర్ యాదయ్య,సూపర్వైజర్లు రాజు,స్వర్ణకుమారి, హెల్త్ అసిస్టెంట్లు మచ్చిరెడ్డి, ప్రేమ్ పాల్గొన్నారు.ఆశావర్కర్లు కూడా పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని మలేరియా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ అరుణ్ చంద్ర మాట్లాడుతూ మలేరియా దోమకాటు ద్వారా వ్యాపించే ప్రమాదకర వ్యాధి అని, పరిసరాల పరిశుభ్రత,నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం ద్వారా మలేరియాను నివారించవచ్చని సూచించారు.జ్వరం వచ్చిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్ష చేయించుకోవాలని ప్రజలకు సూచించారు.ర్యాలీలో "మలేరియా రహిత సమాజం మన లక్ష్యం", "నిల్వ నీరు-దోమల నిలయం" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన డి ఆర్ డి ఓ నాగ పద్మజ




**పర్వతగిరి,తెలుగు గళం/ఏప్రిల్25**
వరంగల్ జిల్లా:పర్వతగిరి గ్రామంలో రూర్బన్ పథకంలో నిర్మించిన కన్వెన్షన్ హాల్ ను డి ఆర్ డి ఓ నాగ పద్మజ,పరిశీలించారు.అనంతరం ఉపాధి హామీ పథకంలో భాగంగా రోడ్డు పనిచేస్తున్న కూలీల హాజరును పరిశీలించి ఎక్కువ మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు.అలాగే అన్ని గ్రామాల్లో పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు త్రాగునీరు,నీడ,మెడికల్ కిట్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి సర్పంచ్ శంకర్ , రూర్బన్ డి ఈ,రఘు వంశీ,ఏపీవో సుశీల్, ఈసీ రాజు,టి ఏ సురేష్,రాజేష్,ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమాన్ని మరిచారా?

**- లచ్చన్నగూడెం లో రాజుకుంటున్న ఇరువర్గాల కూల్ వార్"**
**- విద్యుత్ అధికారులకు తలనొప్పిగా మారిన పట్టుదలలు"**



**వేంసూరు,ఆర్ సి,ఏప్రియల్25(తెలుగుగళం)న్యూస్:** ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో గల లచ్చన్నగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పురేటి శ్రీనివాస్ పై ఇండిపెండెంట్ గా పోటీ చేసిన పోతురాజు చక్రధర్ రావు 49 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన విషయం పాఠకులకు విదితమే.వైస్ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుచుకున్న విషయం పాఠకులకు విదితమే.అయితే ఈ గ్రామంలో ప్రజా సంక్షేమానికి రాజకీయ పార్టీల మధ్య జరుగుతున్న కూల్ వార్ గ్రహణంగా మారింది.దీంతో గ్రామంలో అభివృద్ధి కుటుపడుతున్న వైనం అగుపిస్తుంది.యాదవ కులస్తుల వీధికి వెళ్ళే దారి వద్ద విద్యుత్ తీగలు కిందకు వేలాడుతుంటే ప్రమాదం జరగకుండా ఉండాలనే ఆలోచనతో గ్రామ సర్పంచ్ విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్ గొడ్డటి అంకారావు తో మాట్లాడి నూతన స్తంభం ఏర్పాటు చేయించి అదనపు ఎత్తులో విద్యుత్ తీగలు అమర్చడం కోసం యోచన చేసి విద్యుత్ స్తంభం పాతితే దానిని రాజకీయం చేస్తూ వేసిన స్థంభాన్ని పీకి వేయాలని కొందరు రాజకీయ నాయకులు ఒత్తిడి చేస్తున్నట్లు దీంతో అధికారులకు తలనొప్పిగా మారినట్లు పలువురు వ్యక్తం చేస్తున్నారు. కరవ మంటే కప్పకు కోపం వదలమంటే పాము కు కోపం అన్నచందగా అధికారులు ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది.ప్రజా శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లు చొరవ చూపించి సమస్యను సానుకూలంగా పరిష్కారం చేయాలని పలువురు అనుకుంటున్నారు.

# విద్యా దోపిడీపై సమరశంఖం

**- చలో ఇందిరా పార్క్"ను విజయవంతం చేయండి-రవి పటేల్ పిలుపు**
**- విద్య హక్కు చట్టం అమలు కోసం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ధర్నా**
**- సామాన్యుడి బిడ్డకు కార్పొరేట్ చదువు అందే వరకు పోరాటం ఆగదు**




**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
రాష్ట్రంలో విద్యా వ్యవస్థను వ్యాపారంగా మార్చి, ప్రైవేట్ విద్యాసంస్థలు సాగిస్తున్న దోపిడీని అరికట్టడమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రేపు (ఆదివారం) హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన "చలో ఇందిరా పార్క్" ధర్నాను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పిలుపునిచ్చారు. విద్య హక్కు చట్టం-- 2009 ను రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అధ్యక్షతన జరగనున్న ఈ భారీ నిరసన కార్యక్రమానికి జిల్లా నుండి విద్యార్థుల తల్లిదండ్రులు, మేధావులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ.. నేడు సామాన్యుడి బిడ్డకు కనీసం ఎల్కేజీ సీటు దొరకాలన్నా లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో చెల్లించాల్సి రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పుస్తకాలు, యూనిఫామ్‌లు, బూట్లు, బెల్టుల పేరుతో ప్రైవేట్ యాజమాన్యాలు తల్లిదండ్రుల రక్తాన్ని జుర్రుకుంటున్నాయని మండిపడ్డారు. ఈ భారంతో పేదలు అప్పులపాలై ఆస్తులు అమ్ముకుంటున్నారని,ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ విద్యా మాఫియా ఎప్పుడో అంతమయ్యేదని విమర్శించారు. పాలకుల అండదండలతోనే విద్యా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోందని ధ్వజమెత్తారు.విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలని, అది అమలులో ఉంటే సామాన్యుడి బిడ్డ కూడా కార్పొరేట్ పాఠశాలలో ఉచితంగా చదువుకునే అవకాశం ఉండేదని ఆయన గుర్తు చేశారు. చదువు అనేది అమ్ముకునే వస్తువు కాదు, అది ప్రతి బిడ్డ హక్కు అని స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై నియంత్రణ తెచ్చే వరకు, విద్యా వ్యవస్థలో జవాబుదారితనం పెరిగే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం, విద్యా హక్కు సాధన కోసం మరో ఉద్యమం చేయాల్సిన సమయం ఆసన్నమైందని, అందుకే రేపు ఉదయం 9 గంటలకు ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.ఈ పిలుపునిచ్చిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్, మడే సంతోష్, వైద్య లక్ష్మణ్, రామ్ చరణ్, రేణుకుంట్ల సునీల్, లక్ష్మణ్ బన్నీ, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియలో ప్రజలు భాగస్వాములు కావాలి:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
జిల్లాలో జనగణన (సెన్సస్) కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా మొదటి దశ అయిన గృహ లెక్కింపు మరియు గృహ వసతి గణన ప్రక్రియ మే 11 నుండి జూన్ 9 వరకు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. ఈ గణన ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు మరియు ప్రజలకు సౌలభ్యం కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వీయ లెక్కింపు' సదుపాయాన్ని జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉండే ఈ సదుపాయం ద్వారా ప్రజలు తమ గృహ మరియు కుటుంబ వివరాలనుంబం.స్త్రశీజ.ఱఅ వెబ్ పోర్టల్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.మొబైల్ ఫోన్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ పరికరం ద్వారానైనా ఈ నమోదు ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయవచ్చని, ఇది ప్రజలకు ఎంతో సులభమైన పద్ధతి అని ఆయన పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా వివరాల నమోదు పూర్తయిన తర్వాత ఒక 'యూనిక్ కోడ్' వస్తుందని, దీనిని భవిష్యత్తులో తమ ఇంటికి వచ్చే గణనాధికారికి చూపిస్తే సరిపోతుందని వివరించారు. ప్రజలు స్వయంగా వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా గణన ప్రక్రియ మరింత పారదర్శకంగా,వేగంగా జరుగు తుందని ఆయన ఆకాంక్షించారు.జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ మరియు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, యువత, మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ జనగణన 2027 కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఏప్రిల్ 26 నుండి ప్రారంభమయ్యే ఈ స్వీయ లెక్కింపు ప్రక్రియలో జిల్లా వాసు లందరూ తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలను సమర్పించాలని కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు.

## విద్యార్థులలో నైతిక విలువల పెంపునకు భగవద్గీత శిక్షణ ఎంతో ఆవశ్యకం: కార్పొరేటర్ లావుడియా రవి నాయక్



**తెలుగు గళం న్యూస్ హనుమకొండ**
నేటి యాంత్రిక జీవనంలో విద్యార్థులు చదువుతో పాటు ఆధ్యాత్మికతను అలవరుచుకున్నప్పుడే పరిపూర్ణమైన వ్యక్తిత్వాన్ని పొందగలరని హనుమకొండ రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలోని ఈశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో వేసవి సెలవులను పురస్కరించుకుని విద్యార్థినీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 'భగవద్గీత పారాయణ శిక్షణ శిబిరాన్ని' శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఓంకారేశ్వర స్వామి సమేత ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రవి నాయక్ మాట్లాడుతూ.. భగవద్గీత కేవలం ఒక మత గ్రంథం మాత్రమే కాదని, అది మానవ జీవితానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన మార్గదర్శి అని కొనియాడారు. వేసవి సెలవుల్లో సెల్ ఫోన్లు, ఆటలకే పరిమితం కాకుండా, ఇటువంటి ఆధ్యాత్మిక శిక్షణ శిబిరాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ మరియు జ్ఞాపకశక్తి పెరుగుతాయని సూచించారు.సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి గీతా పారాయణం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఆలయ అర్చకులు,శిక్షణ నిర్వాహకులు బింగి రమేష్ ఆచార్యులు మాట్లాడుతూ.. ఈ శిక్షణ శిబిరం మొత్తం 41 రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. శిక్షణలో భాగంగా విద్యార్థులకు శ్లోకాల ఉచ్చారణతో పాటు వాటి అంతరార్థాన్ని సులభంగా అర్థమయ్యేలా వివరిస్తామని చెప్పారు. శిక్షణ పూర్తయిన అనంతరం భగవద్గీతలోని మొదటి అధ్యాయంపై ప్రత్యేకంగా పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సొసైటీ తరపున విలువైన బహుమతులు,ప్రశంసా పత్రాలు అందజేస్తామని ప్రకటించారు.వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు మరిన్ని శిక్షణ తరగతులు అందుబాటులోకి తెస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఇటువంటి కార్యక్రమాలకు ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు, ఆంజనేయ స్వామి భక్తులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సోమవారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్ శ్రీనివాస్



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 25**
వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలం తురకల సోమవారం గ్రామంలో వెన్నెల గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.స్థానిక సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఏపీఎం రాజీర్‌తో కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన విధివిధానాల ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనల ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.అని వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కొనుగోలులో జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా కాంటాలు జరిపించాలి.కొనుగోలు కేంద్రంలో రాత్రి సమయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా గ్రామపంచాయతీ తరపున లైటింగ్ ఏర్పాట్లతో పాటు మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తాను.ధాన్యం క్రయవిక్రయాలలో సమస్యలు రాకుండా రైతులు,హమాలీలు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలి,అని ఈ సందర్భంగా అన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పర్వతగిరి, నెక్కొండ ఏపీఎంలు రాజీర్, కిరణ్, స్త్రీ నిధి ఆర్ఎం సైదిరెడ్డి, కొంకపాక క్లస్టర్ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, గోరు గుట్ట తండా మాజీ సర్పంచ్ బానోతు వెంకన్న, సోమవారం గోరు గుట్ట తండా వార్డు సభ్యులు, వివో అధ్యక్షురాలు రజిత, సెంటర్ ఇంచార్జ్ భైరవోయిన జ్యోతి, హమాలీలు, రైతులు, మహిళా సంఘాల పాల్గొన్నారు.

## వైద్య కళాశాల,హాస్టల్ నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల వైద్య విద్యార్థుల వసతి గృహ (హాస్టల్) భవన పనులను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శనివారం ఐడీఓసీ కార్యాలయంలో ఆర్ అండ్ బి, వైద్య కళాశాల అధికారులు మరియు టీజీఎంఐడీసీ ఇంజినీరింగ్ విభాగం ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వం నుంచి నిధుల కొరత లేదని, బిల్లుల చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. చెల్లింపులు సకాలంలో అందుతున్నప్పటికీ పనుల్లో జాప్యం జరగడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచేందుకు వెంటనే అదనపు కూలీలను (లేబర్ మొబిలైజేషన్) రంగంలోకి దింపాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు.ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి వైద్య విద్య అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయ్యేలోపు, విద్యార్థులు కళాశాలకు వచ్చే సమయానికి భవనాలన్నీ సిద్ధంగా ఉండాలని కలెక్టర్ కచ్చితమైన గడువు విధించారు. కేవలం భవన నిర్మాణమే కాకుండా, విద్యార్థులకు అవసరమైన బెడ్స్, ఫర్నిచర్ మరియు ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటులో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, నిర్దేశిత కాలపరిమితిలోగా పనులను పూర్తి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, టీజీఎంఎస్ఐడీసీ ఏఈ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు

## చెక్‌డ్యామ్‌లలో ఇసుక తొలగింపుతో భూగర్భ జలాల పెంపు:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
జిల్లాలోని చెక్‌డ్యామ్‌లలో పేరుకుపోయిన ఇసుకను శాస్త్రీయ పద్ధతిలో తొలగించడం (డీ-సిల్టింగ్) ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చని, ఇది భూగర్భ జలాల పునరుద్ధరణకు ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) కార్యాలయంలో మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెక్‌డ్యామ్‌లలో పూడిక తీయడం వల్ల వర్షపు నీరు గరిష్టంగా నిల్వ ఉండటమే కాకుండా, పరిసర ప్రాంతాల్లో సాగునీటి లభ్యత పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మల్హర్‌రావు మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న చెక్‌డ్యామ్‌ల నుండి ఇసుకను తొలగించే అంశంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. వల్లంకుంట గ్రామం వద్ద ఉన్న అడవిసోమనపల్లి చెక్‌డ్యామ్, మల్లారం గ్రామంలోని చిన్న ఓదెల చెక్‌డ్యామ్, తాడిచెర్ల గ్రామంలోని గోపాల్‌పూర్ ఖమ్మంపల్లి చెక్‌డ్యామ్‌లలో పేరుకుపోయిన ఇసుకను తొలగించే ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఇసుక తవ్వకాల విషయంలో పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూనే ఇసుక తొలగింపు ప్రక్రియను చేపట్టాలని, ఎక్కడా అక్రమ రవాణాకు తావు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఏడీ జయరాజ్, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) శ్రీలత, పెద్దపల్లి టిజిఎండిసి పిఓ విష్ణు వర్ధన్, ఇరిగేషన్ డీఈఈ రమేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ వినీత్, ఎన్విరాన్మెంటల్ ఏఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట - 4వ అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే మరియు పోషక ఆహార ప్రదర్శన కార్యక్రమం

- సి డి పి ఓ మధురిమ గారి అధ్యక్షతన నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే మరియు పోషక ఆహార ప్రదర్శన కార్యక్రమం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్







**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 25**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలు స్త్రీలు బాలింత స్త్రీలు,వారి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో ఒక పూట భోజనంతోపాటు,పాలు,గుడ్లు అందిస్తున్నారని దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యగా ఉండాలని కోరారు..నర్సంపేట 4 అంగన్వాడి కేంద్రం అందరికీ ఆదర్శంగా పనిచేస్తుందని సి డి పి ఓ మధురిమ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆటపాటలు,విద్యను అందిస్తూ పాఠశాలకు సంసిద్ధులను చేస్తున్నాము 5 సంవత్సరాలు పూర్తయిన పిల్లలను పాఠశాలలో జాయిన్ చేయించుకుంటున్నాము అని తెలియజేశారు.దానిలో భాగంగానే గ్రాడ్యుయేషన్ డే నిర్వహించుకోవడం జరిగింది. దానికి స్థానిక కౌన్సిలర్ ఎ ల్ ఎం స్ సి కమిటీ చైర్మన్ రోజా రాణి మాట్లాడుతూ.అంగన్వాడీ కేంద్రంలో ఎక్కువమంది పిల్లలు లబ్ధిదారులు ఉన్నారని,పాఠశాల భవనంలో రెండు రూములే ఉన్నందున చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి వారితో మాట్లాడి అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణం కోసం కృషి చేస్తామని 19వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ 19,20 వార్డుల పరిధిలో గల ఈ అంగన్వాడీ కేంద్రంలో టీచర్స్ మరియు సిబ్బంది మెరుగైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు, సమాజానికి ఉపయోగపడే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిల్లల తల్లులకు తెలిపారు.

**స్థానిక అంగన్వాడి టీచర్ నల్ల భారతి మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రభుత్వ మే నెలలో సెలవులు ఇస్తూ టి హెచ్ ర్ ఇవ్వడానికి ఆదేశాలు ఇచ్చినందున తల్లి బిడ్డలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు,వేసవి నెలలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని,చల్లని వాతావరణంలో ఉంచుతూ వారి ఆరోగ్య సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లులకు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్, సి డి పి ఓ కౌన్సిలర్స్ చేతుల మీదుగా పిల్లలందరికీ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ శ్రీరామోజు రోజా రాణి,ఎలకండి విజయ్ కుమార్,పొన్నాల మనిషా,సూపర్వైజర్ అరుణ,పోషణ అభియన్ కోఆర్డినేటర్ శ్రీలత,అంగన్వాడీ టీచర్స్ నల్లా భారతి, ఎం డి గౌసియా,ఆయా సునీత,విద్యా కమిటీ చైర్మన్ క్యాతం తేజశ్రీ,ఆశా కార్యకర్తలు రాజమణి, రమ, ర్ పి లు రజిత,ఉమ, ఎ ల్ ఎం స్ సి కమిటీ సభ్యులుచంకేసిఅనిత,గూడూరు రమ్య, చామంతుల మానస,పొనగంటి సహస్ర,బూస ప్రవళిక,మౌనిక,సిద్రా ముజాహిద్,నుస్రత్,సాజియా,ఆసిఫా,కవిత,సుస్మిత,దివ్య,శిరీష,స రిత,తల్లులు వారి పిల్లలు పాల్గొన్నారు

# కోమటి కుంట వద్ద ఉపాధి పనుల పరిశీలన కూలీలతో కలిసి పని చేసిన సర్పంచ్ రఘువంశీ గౌడ్



**తెలుగు గళం న్యూస్ ఐనవోలు/ఏప్రిల్ 25**

హనుమకొండ జిల్లా:ఐనవోలు మండల కేంద్రంలోని కోమటి కుంట వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్ పరిశీలించారు.ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు పనుల వద్ద గ్రీన్ షెడ్ నెట్‌తో పందిరి ఏర్పాటు చేయించారు.అనంతరం కూలీలందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు, చల్లని మంచినీటి క్యాన్లను స్వయంగా అందించారు.వేసవిలో కూలీల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు.సర్పంచ్ స్వయంగా కూలీలతో కలిసి పనుల్లో పాల్గొని వారిలో ఉత్సాహం నింపారు. సర్పంచ్ చొరవపై ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బరిగాల భాస్కర్, వార్డు సభ్యులు శాతండ్ల కుమార్,ఆశా వర్కర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# 14 గంటల చర్చలతో ఫలించిన ఆర్టీసీ సమ్మె: విలీనం,11% పీఆర్సీకి ప్రభుత్వం ఓకే

- బెదిరింపులను ఎదురించి సాధించిన విజయం: ఆర్టీసీ కార్మికుల పోరాటం చరిత్రలో మైలురాయి

**తెలుగు గళం న్యూస్ వరంగల్/ఏప్రిల్ 25**



వరంగల్ జిల్లా:న్యాయమైన డిమాండ్ల సాధనకై జేఏసీ నాయకత్వంలో ఐక్యంగా పోరాడి విజయం సాధించిన ఆర్టీసీ కార్మిక సోదరీ సోదరులకు భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు అభినందనలు తెలిపారు.ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆర్టీసీ జేఏసీ నాయకులతో 14 గంటల పాటు సుదీర్ఘ చర్చల అనంతరం ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, గుర్తింపు సంఘాల ఎన్నికల నిర్వహణ, 11% పీఆర్సీ ఇచ్చేందుకు మిగతా డిమాండ్లన్నింటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో సమ్మె విరమించడం ఇటు కార్మికులకు అటు ప్రజానీకానికి ఎంతో ఊరట లభించిందన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం ఎన్ని బెదిరింపులు చేసినా,అక్రమంగా అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురిచేసినా మండుటెండలను సైతం లెక్కచేయక వివిధ రూపాలలో ఆందోళనలు,పోరాటాలు నిర్వహించి విజయం సాధించిన ఈ సమ్మె ఆర్టీసీ కార్మిక పోరాట చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందన్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన వెంటనే చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి ఉంటే సమ్మె చేసే పరిస్థితి వచ్చేది కాదని, సమ్మె వలన ఆర్టీసీ కార్మికులు, లక్షలాదిమంది ప్రయాణికులు పడిన బాధలు వర్ణనాతీతమన్నారు. ప్రభుత్వ మొండి వైఖరితో మనస్తాపం చెంది డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మాహుతి చేసుకోవడం, మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడటం జరిగేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రాణత్యాగం చేసిన శంకర్ గౌడ్‌కే ఈ విజయం అంకితమవుతుందన్నారు. ఆలస్యంగానైనా డిమాండ్లు అంగీకరించి సమ్మెను పరిష్కరించిన ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు, సమ్మెను బలపరిచి మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీలకు,వివిధ కార్మిక సంఘాలకు, ప్రజాస్వామ్య శక్తులకు వెంకట్రాములు ఉద్యమాభినందనలు తెలియజేశారు.

# అర్హులైన పాత్రికేయులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు:జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని అర్హులైన పాత్రికేయులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు.శనివారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కలెక్టర్‌కు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సమాచార వారధులుగా పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తారని, జిల్లా సమగ్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.2026--2028 సంవత్సరాలకు సంబంధించి అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించ―ారు.ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హత కలిగిన జర్నలిస్టులకు మాత్రమే కార్డులు జారీ చేయాలని సూచించారు. ముఖ్యంగా సంస్థ గుర్తింపు పత్రం, విద్యార్హతలు మరియు ఇతర కీలక అంశాలను సమగ్రంగా తనిఖీ చేయాలని డీపీఆర్వోకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు వివిధ మీడియా ప్రతినిధుల నుండి 330 ఆన్‌లైన్ దరఖాస్తులు అందాయని, వాటిని నిబంధనల మేరకు త్వరితగతిన పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీపీఆర్వో శీలం శ్రీనివాస్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు క్యాతం సతీష్ కుమార్,మంతెన సమ్మయ్య, ఎర్రం సతీష్ కుమార్, మోబిన్ అహ్మద్, జి. సారేశ్వరరావు, పాలకుర్తి మధు తదితరులు పాల్గొన్నారు.కాగా సామంతుల శ్యామ్ ప్రసాద్, జల్దీ రమేష్, మహమ్మద్ షమీ, అజ్మీర డాకు నాయక్ అనివార్య కారణాల వల్ల ఈ సమావేశానికి హాజరు కాలేకపోయారు.

# వడ్లకొండలో మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 25**



వరంగల్ జిల్లా:వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శలు చేశారు.గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, విశ్రాంత అటెండర్ పంతంగి ఉప్పలయ్య శుక్రవారం గుండెపోటుతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి వారి నివాసానికి



వెళ్లి ఉప్పలయ్య చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,కుటుంబానికి మనోధైర్యం,నింపారు.అనంతరం అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త తల్లి చింతకాయల మల్లమ్మ ఇటీవల మరణించగా, వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, స్థానిక సర్పంచ్ డెక్క సునీత-కుమారస్వామి, మాజీ సర్పంచ్ అమడగని రాజు యాదవ్, మనోజ్ గౌడ్, మండల సీనియర్ నాయకులు బొట్ల మధు, జుట్టుకొండ చిన్ననర్సయ్య,పట్టాపురం ఎల్లగౌడ్, పల్లె ప్రకాష్,బోయినపెల్లి స్వామిరావు,కొండాటి కుమార్ రావు, గ్రామస్తులు బైరి ఎల్లయ్య, మోడం రమేష్,రావుల రవి, అలుగురి ఎల్లయ్య, సాయిలు, కరిమిళ్ల సంపత్ రావు, మండల సోషల్ మీడియా నాయకులు చిన్నపెల్లి అజయ్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వేసవి శిబిరాలు పునాది:ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

- ఘనంగా ప్రారంభమైన 'గ్రేష్మాలాసం - 2026' వేసవి శిక్షణ శిబిరం
- పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ,మున్సిపల్ అధికారులు





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా,క్రీడలు సృజనాత్మక నైపుణ్యాలలో రాణించినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోగలరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల (ఎస్ సి) బాలికల కళాశాల వసతి గృహంలో ఏర్పాటు చేసిన "గ్రేష్మాలాసం - 2026" వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,వేసవి సెలవులను విద్యార్థులు కాలక్షేపానికి వాడుకోకుండా, తమలోని ప్రతిభను వెలికితీసేందుకు ఒక వేదికగా మలుచుకోవాలని సూచించారు."నేటి పోటీ ప్రపంచంలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం అత్యంత అవసరం. క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయి. ఆరోగ్యకరమైన శరీరంలోనే ఆరోగ్యకరమైన ఆలోచనలు ఉంటాయి" అని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకొని,భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ,విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం ఈ శిక్షణ శిబిరాలను పర్యవేక్షిస్తోందని తెలిపారు.విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంతో పాటు,నిపుణులైన శిక్షకులతో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు, టౌన్ ప్రెసిడెంట్, స్థానిక కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పర్వతగిరి కొల్లూరి దేవేందర్‌కు మెరుగైన వైద్యం అందించాలి

వైద్యులకు ఎర్రబెల్లి దయాకర్ రావు సూచన



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 25** వరంగల్ జిల్లా: పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కొల్లూరి దేవేందర్ ఇటీవల గడ్డి కట్టలు కట్టే యంత్రంలో చేయి వేళ్లు చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డారు.ప్రస్తుతం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం ఆసుపత్రికి వెళ్లి దేవేందర్‌ను పరామర్శించారు.గాయపడిన దేవేందర్‌కు మనోధైర్యం కల్పించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి దేవేందర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.దేవేందర్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అవసరమైన అన్ని విధాలుగా అండగా ఉంటానని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# సీఐడీతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేయండి : హెచ్‌సీఏలో అవకతవకలపై హైకోర్టు తీర్పు



**హైదరాబాద్:** క్రికెట్ అసోసియేషన్‌లో చోటు చేసుకున్న అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో దర్యాప్తు చేయాలని హైకోర్టు ఆదేశించింది. సీనియర్ ఐపీఎస అధికారి నేతృత్వంలో దర్యాప్తు జరగాలన్న న్యాయస్థానం, అపెక్స్ కౌన్సిల్ జస్టిస్ నవీన్ రావు పర్యవేక్షణలో హెచ్‌సీఏ పని చేయాలని ఆదేశించింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు స్వయం ప్రతిపత్తి ఉందన్న కారణంగా న్యాయ వ్యవస్థ పరిధి నుంచి తప్పించుకోలేరని, అవినీతి అక్ర మాలు జరిగినప్పుడు పారదర్శకత విషయంలో కోర్టులు జోక్యం చేసుకుంటాయని జస్టిస్ నగేశ్ భీమపాక తీర్పు వెలువరించారు సీఐడీతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయండి : హెచ్‌సీఏలో జరిగిన అవకతవకలపై దర్యాప్తునకు సీఐడీతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఐపీఎస్ హోదాలోని అదనపు కమిషనర్ నేతృత్వం వహించాలని ఆదేశించింది. అంతేకాకుండా ఏకసభ్య కమిటీగా నియమించిన జస్టిస్ పి.నవీన్‌రావు నేతృత్వంలో అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ పని చేయాలని ఆదేశించింది. హెచ్‌సీఏను బీసీసీఐ స్వాధీనం చేసుకోవాలని, ఆర్థిక అవకతవకలపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని, 2025లో జరిగిన సమావేశాన్ని రద్దు చేయాలని కోరుతూ సఫిల్‌గూడ క్రికెట్ క్లబ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ నగేశ్ భీమపాక ఈ మేరకు తీర్పు వెలువరించారు. జస్టిస్ నవీన్‌రావుకు బాధ్యతలు : హెచ్‌సీయూలో జరుగుతున్న అవకతవకలకు తార్కిక ముగింపునిచ్చేందుకే సిట్ దర్యాప్తునకు ఆదేశిస్తున్నట్లు పేర్కొన్నారు. తప్పు చేశారని గానీ, చేయలేదని గానీ అభిప్రాయం వ్యక్తం చేయడం లేదని, అనుమానాలను నివృత్తి చేసి చట్టబద్ధ వ్యవస్థగా కొనసాగించడానికి ఇది ఒక అడుగు అని నగేశ్? భీమపాక పేర్కొన్నారు. అసోసియేషన్‌లో అవకతవకలపై విచారణకు హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు వరకు పలు కమిటీలను ఏర్పాటు చేశాయని, లోపాలు, ఆర్థిక అవకతవకల వివరాలను ఆయా కమిటీలు సమర్పించిన నివేదికల్లో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. కొత్తగా ఎంపికైన అపెక్స్ కౌన్సిల్‌కు బాధ్యతలు అప్పగిస్తే మళ్లీ నిర్వహణ లోపాలు, ఆరోపణలపై పిటిషన్ దాఖలు కావడంతో పర్యవేక్షణ బాధ్యతను మాజీ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావుకు హైకోర్టు అప్పగించిందని వివరించారు. విచారణ ప్రక్రియకు ముగింపు కనిపించట్లేదు : అసోసియేషన్‌తో ప్రత్యక్ష, పరోక్ష సంబంధం ఉన్న శక్తిమంతమైన వ్యక్తుల ప్రోత్సాహంతోనే కేసుల విచారణ ప్రక్రియకు ముగింపు కనిపించట్లేదని జస్టిస్ నగేశ్ భీమపాక వ్యాఖ్యానించారు. సిట్ కేసు నమోదు చేసి పరిపాలన, నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలపై దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుత కమిటీ వద్ద ఉన్న రికార్డులు, జస్టిస్ అనిల్ ఆర్.దవే, జస్టిస్ జి.వి.సీతాపతి, జస్టిస్ నిసార్ అహమ్మద్ కక్రూ, జస్టిస్ నవీన్‌రావు ఇచ్చిన నివేదికలు సహా ఇతర సమాచారాన్ని సిట్ సేకరించవచ్చని తెలిపారు. రాష్ట్ర ఏజెన్సీలు, హెచ్‌సీఏ కార్యనిర్వాహకులు, ఉద్యోగులు, అధికారులు సిట్‌కు సహకరించి, అవసరమైన రికార్డులు, సమాచారం అందించాలని ఆదేశించారు. సిట్ దర్యాప్తునకు ఆదేశించినం దున పరిపాలన బాధ్యతను బీసీసీఐకి అప్పగించాల్సిన అవసరం ప్రస్తుతం లేదని తీర్పులో పేర్కొన్నారు. ఆయన పర్యవేక్షించకపోవడం సహా నవీన్‌రావు ఉనికిని అపెక్స్ కౌన్సిల్ అంగీకరించలేదన్నారు. నవీన్‌రావు హయాంలో 1500కు పైగా మ్యాచ్‌లు జరిగాయని, పలు టోర్నమెంట్లలో జట్ల ఆటతీరు గణనీయంగా మెరుగుపడటం, జాతీయ స్థాయిలో రాష్ట్రం రెండు టైటిళ్లు గెలుపొందిందని గుర్తు చేశారు. ఆయన నియామకం ఫలితాన్నిచ్చిందని, మరింత స్వేచ్ఛ కల్పిస్తే క్రికెట్ ప్రమాణాల్లో మెరుగుదల కొనసాగుతుందని జస్టిస్ నగేశ్ భీమపాక పేర్కొన్నారు. అందుకే దర్యాప్తు పూర్తై, కోర్టు నిర్ణయం వెలువరించే వరకు జస్టిస్ నవీన్‌రావు పర్యవేక్షణలోనే అపెక్స్ కౌన్సిల్ పనిచేయాలని ఆదేశించారు. క్రికెట్‌కు సంబంధించి నిర్ణయాలు తీసుకునేందుకు ఏకసభ్య కమిటీకి పూర్తి అధికారం ఉందని స్పష్టం చేశారు. ఏకసభ్య కమిటీ సభ్యులుగా జస్టిస్ నవీన్‌రావుకు రూ.5 లక్షల వేతనం చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించారు.

# కవిత తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు



**హైదరాబాద్, ఏప్రిల్ 25 :** కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై కాంగ్రెస్ భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పెట్టినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మగా జేబులు చూసి కాదని.. కడుపు చూసి పాలిస్తానని కవిత చెప్పారని ప్రస్తావించారు. (శనివారం) హైదరాబాద్ వేదికగా కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జేబులు చూసి పరిపాలించారని కవిత చెప్పారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గతంలో టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని ప్రస్తావించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కవిత బయటకు వచ్చి పార్టీ పెట్టి ఉంటే ప్రజల్లో మంచి ఆదరణ వచ్చేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో దోపిడీ చేశారు..నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణను కేసీఆర్ హయాంలో దోపిడీ చేశారని ఎంపీ చామల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోని పదేళ్లు కవిత ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పంచుకునే వాటాల్లో తేడాలు వచ్చి ఆమె బయటకు వచ్చారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కవిత ఇప్పుడు బయటకు వచ్చి సీఎం, సీఎం అని నినాదాలు చేయించుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిని కర్కోటకుడు, హిట్లర్ అంటే కవితకు మార్కులు పడవని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ, ఫ్యూచర్ సిటీ, ఉద్యోగాలు, మూసీ ప్రక్షాళన చేస్తున్నందుకు కర్కోటకుడు అయ్యారా...? అని ఫైర్ అయ్యారు.

# హైదరాబాద్‌లో భారీగా లొంగిపోయిన మావోయిస్టులు



**హైదరాబాద్, ఏప్రిల్ 25:** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టుల లొంగుబాటు ప్రక్రియ కొనసాగుతుంది. శుక్రవారం హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట 47 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ సందర్భంగా వారి వద్ద ఉన్న 34 ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. వారిని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మరికాసేపట్లో మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు. లొంగిపోయి మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్ వాసులేనని పోలీసులు తెలిపారు. గతేడాది డిసెంబర్‌లో 41 మంది మావోయిస్టులు.. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మావోయిస్టు అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ, మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్, బడే చొక్కారావు అలియాస్ దామోదర్, నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న సైతం లొంగిపోయారు. ఈ నెల రెండో వారంలో దాదాపు 30 మంది మావోయిస్టులు డీజీపీ ఎదుట లొంగిపోయిన విషయం విదితమే. తాజాగా మరో 47 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ వాసులే కావడం గమనార్హం. దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రంలోని మోదీ సర్కార్ 'ఆపరేషన్ కగార్'ను తెరపైకి తీసుకు వచ్చింది. ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ప్రభావిత రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య పలు ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు. దీంతో మావోయిస్టుల సంఖ్య దేశంలో దాదాపుగా తగ్గిపోయింది.

# ప్రభుత్వంతో జేఏసీ నేతల చర్చలు సఫలం - రాష్ట్రవ్యాప్తంగా రోడ్డెక్కిన ఆర్టీసీ బస్సులు



టీజీఎస్‌ఆర్టీసీ ఐకాస నాయకులతో తెలంగాణ ప్రభుత్వం జరిపిన చర్చలు ఫలించాయి. 11 % ఫిట్‌మెంట్ ఇవ్వడానికి నిర్ణయించినట్లు అర్ధరాత్రి ఒంటిగంటకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వంలో టీజీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై అధికారులు, కార్మిక సంఘాల నాయకులతో కమిటీ వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మిగతా అంశాలను టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం, కార్మిక సంఘాలు కూర్చొని పరిష్కరించుకోవాలని తీర్మానించినట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. ప్రభుత్వం ముందు 32 డిమాండ్లను ఉంచిన ఐకాస నేతలు : చర్చలు సఫలం అయ్యాయని, బస్సులు యథావిధిగా నడుస్తాయని రవాణాశాఖ మంత్రి పొన్నంప్రభాకర్ తెలిపారు. చర్చలు సఫలమవడంతో కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి అర్ధరాత్రి వరకు సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. దీంతో 3 రోజులపాటు జరిగిన సమ్మెకు తెరపడినట్లయ్యింది. ఈరోజు ఉదయం తొలి షిఫ్టు నుంచి బస్సులు రోడ్డెక్కాయి. డిప్యూటీ సీఎం, మంత్రుల బృందంతో చర్చలు జరిపిన ఐకాస నేతలు 32 డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం ముందు ఉంచారు. ఆత్మహత్య చేసుకున్న నర్సంపేట ఆర్టీసీ డిపో డ్రైవర్ శంకర్‌గౌడ్‌కి నివాళి అర్పిస్తూ మీటింగ్? ప్రారంభంలో మంత్రులు, అధికారులు, ఐకాస నాయకులు 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. శంకర్‌గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షలు, ఇందిరమ్మ ఇల్లు, ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. తొలుత అధికారులతో, తర్వాత మంత్రులతో సమావేశం : తెలంగాణ ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించడంతో ఐకాస ఛైర్మన్ ఈదురు వెంకన్నతో పాటు నేతలు అశ్వత్థామరెడ్డి, థామస్‌రెడ్డి, మౌలానా, హనుమంతు ముదిరాజ్, మల్లేశ్ తదితరులు ఉదయం సచివాలయానికి వచ్చారు. ఉదయం 11 గంటలకు కమిటీలోని సీనియర్ ఐఏఎస్ అధికారులతో ప్రారంభమైన చర్చలు భోజన విరామ సమయంలో ముగిశాయి. అనంతరంపొన్నం ప్రభాకర్, కమిటీలోని అధికారులు భట్టి విక్రమార్క ఛాంబర్‌కు వెళ్లి చర్చల సారాంశాన్ని వివరించారు. ఆ తరువాత డిప్యూటీ సీఎం అధ్యక్షతన టీజీఎస్?ఆర్టీసీ జేఏసీ నాయకులతో సచివాలయంలో మీటింగ్ మొద లైంది. ఈ మీటింగ్ మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వివేక్ వెంకటస్వామితో పాటు సీఎస్ రామకృష్ణారావు, అధికారుల కమిటీ ఛైర్మన్ వికాస్‌రాజ్, ఉన్నత అధికారులు సందీప్‌కుమార్ సుల్తానియా, దానకిశోర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఐకాస నాయకులు హాజరయ్యారు. వేతన సవరణలు చేయాలి : తొలుత ఐకాస నేతలు తమ 32 డిమాండ్లు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. ఒక్కో అంశంపై సమగ్రంగా ఉపముఖ్యమంత్రికి, మంత్రులకు వివరించారు. వారంతా చెప్పిన విషయాలన్నింటినీ మంత్రుల బృందం సవివరంగా నోట్ చేసుకుంది. టీజీఎస్‌ఆర్టీసీ అంతకువ ఋందు భట్టి విక్రమార్క ఐకాస నేతలతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరినీ శత్రువులుగా చూసే స్వభావం ప్రభుత్వానికి లేదని, 'ఇది మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం' అని స్పష్టం చేశారు. ఆర్టీసీ తెలంగాణలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అనీ, ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతి చెందడం చాలా బాధాకరమని, వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా సరే, ప్రాణం అత్యంత విలువైనదని అన్నారు. శంకర్‌గౌడ్ మృతితో ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ ప్రభుత్వం తరఫున తాము, కార్మిక సంఘాల నేతలుగా మీరు సమష్టిగా కార్మికులకు పిలుపునిద్దామని సూచించారు.
గత ప్రభుత్వం అమలు చేయలేదు : ఐకాస నేతలు మాట్లాడుతూ 2 వేతన సవరణలు అమలు చేయడం, ప్రభుత్వ సర్వీసులో ఉద్యోగుల విలీనంతో పాటు కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఉద్యోగుల ఇతర సమస్యలనూ వివరించారు. టీజీఎస్ ఆర్టీసీలో యూనియన్లు లేకపోవడంతోనే రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న కార్మిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రచారం జరగలేదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 55 రోజుల సమ్మె చేసినప్పటికీ హామీల్ని అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం 2013 వేతన సవరణ బాండ్స్ రూ.280 కోట్ల బకాయిల్ని తీర్చడంతో పాటు 2017 సంవత్సరానకి సంబంధించి పీఆర్సీ, పెండింగ్ డీఏలు లేకుండా ఇచ్చిందని తెలిపారు.
శంకర్‌గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం : శంకర్‌గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసేందుకు ఆర్టీసీ జేఏసీ నేతలు నిర్ణయించారు. కార్మికుల వేతనం నుంచి రూ.300 లేదా రూ.200 ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రతీ ఉద్యోగి రూ.300 లు ఇస్తే రూ.1.30 కోట్లు, రూ.200 లు ఇస్తే రూ.75 లక్షలు శంకర్‌గౌడ్ కుటుంబానికి ఇవ్వనున్నారు.

# కొత్త రాజకీయ పార్టీ ప్రకటించిన కవిత - 'టీఆర్ఎస్'గా నామకరణం




**మేడ్చల్ జిల్లా :** మునీరాబాద్ వేదికగా నూతన రాజకీయ పార్టీ ఆవిర్భవించింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీని ప్రకటించారు. పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేసినట్లు ఆమె వెల్లడించారు. నేడు పార్టీ ప్రకటన నేపథ్యంలో ఉదయం ఇంట్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించిన కవిత, తన భర్త, కుటుంబ సభ్యుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఉదయం పది గంటలకు మునీరాబాద్ సమీపంలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో రాజకీయ పార్టీ ఆవిర్భావ సభ జరిగింది. పార్టీ పేరు ప్రకటన సహా జెండా, ఎజెండాను కవిత వెల్లడించారు. అంతకుముందు గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం పార్టీ ఆవిర్భావ సభకు హాజరయ్యారు. అమరవీరుల కుటుంబాలతో పాటు ఉద్యమకారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అన్ని జిల్లాల నుంచి సభకు జనాన్ని సమీకరించారు. ఆవిర్భావ సభకు హాజరైన కార్యకర్తలు, అతిథులకు 35 రకాల తెలంగాణ రుచులతో భోజనాలు ఏర్పాటు చేశారుఇది నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్తు రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన ప్రజల ముందుకు వచ్చింది. మా పనితీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు, రాజకీయ అధికారం ఉండాలి. రాజకీయ అధికారం తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా, ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**కట్టంగూర్, ఏప్రిల్ 25 :** ధాన్యం కోనుగోళ్లను వేగవంతం చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జి రవి డిమాండ్ చేశారు. శనివారం కట్టంగూర్ మండలంలోని మునుకుంట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. లారీ కొరతతో కాంటాలు వేయడం లేదని రైతులు తెలుపడంతో అక్కడే వారితో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, మిల్లర్ల నిర్లక్ష్యంతో కొనుగోళ్ల ప్రక్రియ మందగించిందని విమర్శించారు. వారానికి ఒక లారీ కూడా ధాన్యం ఎగుమతి కావడం లేదని, అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిచి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ధాన్యం కొనుగోళ్లను చేపట్టకపోతే సోమవారం తాసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# కవితకు రాజకీయ సమాధి కట్టింది బీజేపీనే



**హైదరాబాద్, ఏప్రిల్ 25:** సామాజిక తెలంగాణ రాలేదు కాబట్టే.. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వారిని, బీజేపీని గెలిపించారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. శనివారం కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పేరు ప్రకటించారు. ఈ సందర్భంగా కవిత పలు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పిట్టల దొరను చూశారని.. ఇప్పుడు పిట్టల దొరసానిని చూస్తారని వ్యంగ్యంగా విమర్శించారు. కవితకు బీజేపీ రాజకీయ సమాధి కట్టిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బీజేపీ మద్దతు లేకుండా వచ్చిందా? అంటూ కవితను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇండియా-పాకిస్తాన్ విభజన ప్రక్రియలో ఎంతో మంది చనిపోయారని వివరించారు. వీళ్లు ప్రకటించి వెనక్కి తీసుకున్నారు కాబట్టే.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది చనిపోయారని చెప్పారు. ఇదే విషయంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో ప్రస్తావించారని పేర్కొన్నారు. తేజస్వి వ్యాఖ్యలను బీఆర్ఎస్ కళ్ళద్దాలతో చూడకండం టూ రాజకీయ పార్టీల నేతలకు ఆయన స్పష్టం చేశారు. అజారుద్దీన్ అదృష్టం బాగుందని.. అందువల్ల ఆయన మంత్రి అయ్యారన్నారు. గవర్నర్ తీసుకున్న నిర్ణయం వల్ల అజారుద్దీన్ ఎమెల్సీ అయ్యారని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు.

# 5 రోజులే గడువు అజారుద్దీన్ రాజీనామా తప్పదా ప్లాన్ 'బి' సిద్ధం చేసిన సర్కార్!



**హైదరాబాద్, ఏప్రిల్ 25:** అజారుద్దీన్ మంత్రి పదవి కొనసాగింపుపై అనిశ్చితి నెలకొంది. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఐదు రోజుల్లో గవర్నర్ ఆమోదించకపోతే రాజీనామా చేయక తప్పని పరిస్థితి నెలకొంది. రెండు, మూడు రోజుల్లో లోక్‌భవన్ నుంచి శుభవార్త వస్తుందని ప్రభుత్వవర్గాలు ఆశాభావంతో ఉన్నాయి. ఒకవేళ గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రాజీనామా చేయించి, కొన్ని రోజుల తర్వాత మంత్రిగా మళ్లీ ప్రమాణం చేయించాలని ప్లాన్ బి సిద్ధం చేసినట్లు ప్రచారం సాగుతోంది. చట్టపరంగా వీలుకాకపోతే కేబినెట్ నుంచి వైదొలగాల్సి వస్తే ఏం చేయాలనే అంశంపై కాంగ్రెస్‌లో విస్తృత చర్చ సాగుతోంది. లోక్‌భవన్ నిర్ణయం కోసం ఎదురుచూపులు : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సమయంలో అనూహ్యంగా కేబినెట్‌లో చేరిన అజారుద్దీన్ మంత్రి పదవిపై ఉత్కంఠ కొనసాగుతోంది. అజారుద్దీన్ మంత్రి పదవి చేపట్టి ఈ నెల 30కి ఆరు నెలలు కానుంది. గతేడాది అక్టోబరు 31న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన ఆరు నెలల్లో ఎమ్మెల్సీ లేదా ఎమ్మెల్యే కాకపోతే పదవికి రాజీనామా చేయక తప్పదు. పెండింగ్‌లో ఉన్న అజారుద్దీన్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై లోక్‌భవన్ నిర్ణయం కోసం అజార్ మద్దతుదారులతో పాటు ప్రభుత్వం, కాంగ్రెస్ వర్గాలు ఎదురు చూస్తున్నాయి. ఈ నెల 18న సీఎస్ రామకృష్ణారావు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసి న్యాయ, పరిపాలన పరిస్థితి, నిబంధనలు, ఉత్తర్వులపై వివరణ ఇచ్చారు. ఎదురు చూస్తూనే ప్లాన్ బి సిద్ధం : మరుసటి రోజు స్వయంగా గవర్నర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి అజారుద్దీన్, కోదండరామ్ అభ్యర్థిత్వాలను ఆమోదించాలని కోరినా ఇంకా ఎలాంటి నిర్ణయం రాలేదు. లోక్‌భవన్ నుంచి త్వరలో సానుకూల నిర్ణయం వెలువడుతుందని ప్రభుత్వం, కాంగ్రెస్ వర్గాలు ఆశిస్తున్నాయి. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ ఆమోదిస్తారని ఎదురు చూస్తూనే ప్లాన్ బి సిద్ధం చేసినట్లు ప్రచారం సాగుతోంది. గవర్నర్ సానుకూలంగా నిర్ణయం తీసుకోకపోతే అజారుద్దీన్‌తో రాజీనామా చేయించి, కొన్నిరోజుల వ్యవధితో మంత్రిగా మళ్లీ ప్రమాణం చేయించాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఆ అంశంపై న్యాయ నిపుణులతో చర్చించినట్లు తెలుస్తోంది. పదవి దక్కుతుందని పార్టీలో ప్రచారం : గవర్నర్ వద్ద సీఎం ఆ ప్రస్తావన తెచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అజారుద్దీన్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ ఆమోదిస్తారా లేదా రాజీనామా చేసి మరోసారి మంత్రిగా ప్రమాణం చేస్తారా లేదా కేబినెట్ నుంచి తప్పుకుంటారా అనే అంశాలు ప్రస్తుత రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. అజార్ మంత్రివర్గంలో కచ్చితంగా కొనసాగుతారని, తప్పనిసరి పరిస్థితి ఏర్పడితే మరో కీలక పదవి దక్కుతుందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ పరిస్థితికి కారణం ఏంటంటే? : సుమారు మూడేళ్లుగా కొనసాగుతున్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ వివాదమే ఈ పరిస్థితికి దారి తీసింది. 2023 జులై 31న దాసోజు శ్రవణ్, ఎమ్మెల్సీలుగా బీఆర్?ఎస్? ప్రభుత్వం సిఫార్సు చేసింది. అయితే వారిద్దరికీ రాజకీయ అనుబంధం ఉందన్న కారణంతో అదే ఏడాది సెప్టెంబర్ 19న అప్పటి గవర్నర్ తమిళిసై కేబినెట్ నిర్ణయాన్ని తిరస్కరించారు. గవర్నర్ నిర్ణయంపై శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ పెండింగ్‌లో ఉండగానే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, 2024 జనవరి 13న కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ను ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని గవర్నర్‌కు సిఫార్సు చేసింది.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు ఇచ్చిన ఇల్లందు బిఆర్ఎస్ నాయకులను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ కార్మికులు



ఇల్లందు న్యూస్:- ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు ఇచ్చి భరోసా కల్పించిన ఇల్లెందు బిఆర్ఎస్ నాయకులను కలిసి ఆర్టీసీ కార్మికులు శనివారం తెలిపారు.
ఆర్ టి సి కార్మికుల డిమాండ్స్ చాలావరకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినందున శనివారం ఉదయం నుండి ఆర్టీసీ కార్మికులు సమ్మె విరమించి డ్యూటీలో పాల్గొన్న సందర్భంగా వారి సమ్మెకు మద్దతు ప్రకటించిన బి .ఆర్.ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ కార్యాలయమునకు ఆర్టీసీ జేఏసీ నాయకులు విచ్చేసి మిఠాయి తినిపించి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేయచేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులకు వారి సమ్మె విజయవంతమై నందుకు టిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేయచేశారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు వి.నాగరాజు ,పి.కృష్ణయ్య , ఎస్డిఎస్ అలీ, బి హనుమ , పి. లక్ష్మణరావు , టి. శ్రీధర్ మరియు బి ఎన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దుకై 140వ మేడేను జయప్రదం చేయండి




ఇల్లందు న్యూస్ :-కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేయాలని, 140వ మేడే ను జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ ముద్రించిన వాల్పోస్టర్లను శనివారం ఇల్లెందు మండల పరిధిలోని రొంపేడు, చెక్పోస్టు,పోలారం, పోచారం,బోయి తండా,మాణిక్యారం, మసివాగు, ముత్తారపుకట్ట,మిట్టపల్లి గ్రామాల్లో గ్రామపంచాయతీ, హమాలి,భవనిర్మాణ కార్మికుల వద్ద ఆవిష్కరించి,కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.
కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తొగర సామెల్, హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పందిర్లపల్లి వీరన్న పాల్గొని మాట్లాడుతూ 8 గంటల పనిదినం,కనీసవేతనం 30 వేలు,పని ప్రదేశాలలో భద్రత,అసంఘటితరంగ కార్మికులకు సామాజిక ఉద్యోగ భద్రత కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు.
లేబర్ కోడ్స్ రద్దుకై 140వ మేడే ను అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పందిర్లపల్లి శ్రీను,బానోత్ భీముడు,అజ్మీర శ్రీను,పుల్యాల అప్పయ్య,మంజా,భూక్య చిన్న,సుమన్,పరమేష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మె పోరుతో విజయం సాధించిన కార్మిక వర్గానికి విప్లవ జేజేలు

**- టి యు సి ఐ జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి**



ఇల్లందు న్యూస్:- ఆర్టీసీ సమ్మె కోరుతూ విజయం సాధించిన కార్మిక వర్గానికి విప్లవ జేజేలను టియుసిఐ జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి తెలిపారు. శనివారం
ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి విలేకరులకు పంపిన ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ ఆర్టీసీలో మూడు రోజులపాటు సమ్మె చేసి విజయం సాధించిన ఆర్టిసి కార్మిక వర్గానికి విప్లవ జేజేలు తెలియజేశారు. ఇదే విజయమని సంబరాల్లో మునుగొద్దనీభవిష్యత్తు ఉద్యమాన్ని మరింత జాగ్రత్తగా నడపాల్సిన కర్తవ్యాన్ని చేపట్టాలని వారు ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ సమ్మెలో చనిపోయిన కోలా శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే కార్మికులు సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని వారు గుర్తు చేశారు. నామమాత్రంగా నష్టపరిహారాన్ని ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకున్నదని మండిపడ్డారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## భోజనం తర్వాత చేయకూడని పనులు ఇవే



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, బలంగా ఉండాలనే ఉద్దేశంతో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటారు. సమయానికి భోజనం చేస్తారు. అయితే మీరు ఎంత ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్నా, భోజనం చేసిన వెంటనే చేసే కొన్ని చిన్న తప్పులు మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. భోజనం తర్వాత చేసే అలవాట్లు జీర్ణవ్యవస్థపై నేరుగా ప్రభావం చూపుతాయి. వీటిని నిర్లక్ష్యం చేస్తే క్రమంగా జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి భోజనం తర్వాత చేయకూడని కొన్ని తప్పులు ఏమిటో తెలుసుకుందాం..తిన్న వెంటనే నిద్రపోవడం:భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల ఆహారం రిగా జీర్ణం కాదు. దీని వల్ల గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి కనీసం 30 నిమిషాల తర్వాతే నిద్రపోవడం మంచిది. టీ లేదా కాఫీ తాగడం:భోజనం వెంటనే టీ లేదా కాఫీ తాగడం వల్ల శరీరంలో ఇనుము శోషణ తగ్గుతుంది. దీని వల్ల రక్తహీనత వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి భోజనం తర్వాత కనీసం 45 నిమిషాల తర్వాత మాత్రమే టీ లేదా కాఫీ తాగాలి. ఎక్కువగా నీరు తాగడం:భోజనం చేసిన వెంటనే ఎక్కువ నీరు తాగడం జీర్ణరసాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. అందుకే భోజనం సమయంలో కొద్దిగా నీరు తాగినా సరే, వెంటనే ఎక్కువగా నీరు తాగకూడదు. తిన్న వెంటనే స్నానం చేయడం:భోజనం చేసిన వెంటనే స్నానం చేస్తే రక్త ప్రసరణ కడుపు నుంచి చర్మానికి మళ్లుతుంది. దీని వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. కాబట్టి కనీసం ఒక గంట తర్వాతే స్నానం చేయడం మంచిది. ఈ చిన్న జాగ్రత్తలు పాటిస్తే జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండి, శరీరం కూడా ఫిట్‌గా ఉంటుంది.

# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు

**- మొక్కజొన్న రైతుల కన్నీటికి కాంగ్రెస్సే కారణం**
**- మద్దతు ధర ?2400,అమ్మేది 1600**
**- కరోనాలో కొన్న కేసీఆర్.. ఇప్పుడు కొనలేని రేవంత్:**
**రైతుల పక్షాన రహదారిపై ఎర్రబెల్లి ధర్నా**





తెలుగు గళం న్యూస్ రాయపర్తి/ఏప్రిల్ 25
వరంగల్ జిల్లా:రాయపర్తి మండల కేంద్రంలో మొక్కజొన్న,వరి కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రైతులు చేపట్టిన ధర్నాకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంఘీభావం తెలిపారు. వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై జరిగిన ధర్నాలో రైతులతో కలిసి పాల్గొని ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ....మొక్కజొన్న కొనుగోలుపై ప్రభుత్వం ఇంతవరకు నిర్ణయమే తీసుకోలేదు. మద్దతు ధర ఇవ్వాలని ఎన్నోసార్లు హెచ్చరించినా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది. మొక్కజొన్న మద్దతు ధర ?2400 ఉంటే రైతులు ?1600 నుంచి ?1800కే అమ్ముకొని మోసపోతున్నారు. రైతుల కన్నీరు, కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కష్టాలే, మొక్కజొన్న, వరి కొనే దమ్ము లేకుంటే రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి. వండి ఇచ్చిన వడ్డించడం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం. అని మండిపడ్డారు. మనిషిని మనిషి ముట్టుకునే పరిస్థితి లేని కరోనాలో కూడా ప్రతి గింజ కొనుగోలు చేసిన చరిత్ర కేసీఆర్ ది,షాపుల్లో లేని యూరియా యాపుల్లో ఎక్కడి నుంచి వస్తుంది. ఎప్పుడు కరెంట్ వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి దాపురించింది. అన్ని కష్టాలు భరించి పంట పండిస్తే బస్తాలు కూడా రైతులకు ఇవ్వడం లేదు. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర రైతులు మంటలు మండిస్తారు. రేవంత్ రెడ్డి అసమర్ధ పాలన వల్లే రాష్ట్రంలో ఈ అరిష్టాలు జరుగుతున్నాయి. రేవంత్ పోవాలి కేసీఆర్ రావాలి. తెలంగాణలో స్వర్ణ యుగం రావాలంటే మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి. కమిషన్లు, పర్సంటేజీలు,భూముల మీదనే మంత్రులకు ఇంట్రెస్ట్ ఉంది. రైతు సమస్యల మీద మంత్రులకు ఇంట్రెస్ట్ లేదు. మండుటెండలో మొక్కజొన్న రైతుల గోసను చూడాలని వరంగల్ జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి వివరించినట్లు ఎర్రబెల్లి తెలిపారు. తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో ఇప్పుడు కళ్లకు కట్టినట్లు కనబడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతన్నలు మండల బి ఆర్ఎస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో వికారంగా అనిపిస్తే ఏమి చేయాలో తెలుసా



వేసవిలో డీహైడ్రేషన్ సాధారణ సమస్య. అంతేకాకుండా, చాలా మందికి వికారం, వాంతులు, నీరసం వంటి సమస్యలు ఎదురవుతాయి. వాంతులు తరచుగా అయితే శరీరం నుంచి నీటితో పాటు సోడియం, పొటాషియం వంటి ముఖ్యమైన ఎలక్ట్రోలైట్లు కూడా తగ్గిపోతాయి. దీని వల్ల నీరసం, తల తిరగడం, నోరు ఎండిపోవడం, మూత్రం తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఫుడ్ పాయిజనింగ్, కలుషిత నీరు లేదా వడదెబ్బ వల్ల కూడా వాంతులు పెరగవచ్చు. అయితే, ఇలాంటి సమయంలో ఏమి చేయాలి, ఏమి చేయకూడదో మీకు తెలుసా? వికారంగా అనిపిస్తే ఏమి చేయాలి? నిపుణుల ప్రకారం, ముందుగా శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడం చాలా అవసరం. ఒకేసారి ఎక్కువ నీరు తాగడం కంటే, కొద్దికొద్దిగా నీరు తాగడం మంచిది. కొబ్బరి నీరు లేదా ఓఆర్ఎస్ తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన లవణాలు తిరిగి అందుతాయి. గంజి, అరటిపండు వంటి తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిది. ఏం చేయకూడదు? ఒకేసారి ఎక్కువగా నీరు తాగకూడదు. మసాలా, వేయించిన ఆహారాలకు దూరంగా ఉండాలి. ఎండలో ఎక్కువసేపు ఉండకూడదు.

## ఇవి రెండు రెబ్బలు తింటే రక్తపోటు, కొలెస్ట్రాల్ కు చెక్.. గుండె సేఫ్..



వెల్లుల్లి. వంటకే కాదు... ఆరోగ్యానికి మేలు చేసేది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే క్రియాశీలక పదార్థం ఉంటుంది. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. లిపిడ్ ప్రొఫైల్స్, గ్లైసెమిక్ ఇండెక్స్, రక్తపోటు, ఆక్సీకరణ ఒత్తిడి వంటి వాటిని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడ దంలో వెల్లుల్లి ఎంతో దోహదపడుతుంది. రక్తపోటును.. కొలెస్ట్రాల్ నియంత్రణకు సహకరిస్తుంది. అదే విధంగా గుండె నాళాల్లో రక్త ప్రసరణ సులభంగా జరిగేలా చూస్తుంది. దీంతో, గుండె ఆరోగ్యాని కి వెల్లుల్లి ప్రయోజనకరంగా ఉంటుంది. వెల్లుల్లి ఉపయోగాల పై నిపుణులు స్పష్టత ఇస్తున్నారు.
వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో రక్తనాళాలు వ్యాకోచం చెందుతాయి. తద్వారా రక్తపోటు తగ్గుతుంది. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. గుండె మొత్తం పనితీరును మెరుగుపరచడంలో వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో వెల్లుల్లి మనకు ఎంతో ఉపయోగపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ వల్ల ధమనుల్లో అడ్డంకులు ఏర్పడతాయి. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె పనితీరు మెరుగుపడడంతో పాటు గుండె కండరాలు బలంగా తయారవుతాయి. రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి తీసుకోవడం వల్ల మీ రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. రాత్రి పూట వెల్లుల్లి తీసుకోవడం రక్తపోటు (బీపీ) ను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తనాళాలను రిలాక్స్ చేసి, రక్త ప్రసరణ మెరుగుపరుస్తుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో కూడా తోడ్పడుతుంది. రాత్రి సమయంలో గుండెపై ఒత్తిడి తక్కువగా ఉండే సమయంలో వెల్లుల్లి ప్రభావం చూపి, గుండె ఆరోగ్యానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి రక్తప్రసరణ సాఫీగా సాగేలా చేయడంలో కూడా వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. ఇలా అనేక రకాలుగా వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. దీనిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు శరీర ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. వెల్లుల్లిని ఆహారంలో భాగంగా తీసుకుంటూ చక్కని జీవన శైలిని పాటిస్తూ పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి.

# కోడిగుడ్లు ఉడకబెట్టిన నీటితో ఎన్ని బెనిఫిట్స్ ఉన్నాయో తెలుసా..



గుడ్లు ఉడకబెట్టిన తర్వాత మిగిలే నీటిని చాలా మంది పనికిరాదని భావించి పారబోస్తారు. కానీ నిజానికి అది పోషకాలతో నిండిన సహజ వనరు. గుడ్డు పెంకుల్లో ఉండే అధిక కాల్షియం, మాగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉడికించే సమయంలో కొంతవరకు నీటిలోకి చేరుతాయి. ఈ నీటిని సరైన విధంగా ఉపయోగిస్తే మొక్కల నుంచి మన ఆరోగ్యం వరకు ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. గుడ్లు ఉడికించిన నీరు మొక్కలకు ఒక అద్భుతమైన సహజ ఎరువుగా పనిచేస్తుంది. ఇందులోని కాల్షియం నేల పోషక విలువను పెంచి, మొక్కల వేర్లను బలపరుస్తుంది. ముఖ్యంగా టమోటా, మిర్చి, గులాబీ వంటి మొక్కలకు ఇది ఎంతో ఉపయోగకరం. అయితే నీటిని పూర్తిగా చల్లార్చి మాత్రమే మొక్కలకు పోయాలి. ఈ నీటిలోని ఖనిజాలు జుట్టుకు సహజ మెరుపును ఇస్తాయి. షాంపూ తర్వాత చివరగా ఈ నీటితో కడిగితే జుట్టు మృదువుగా మారుతుంది. కొంతమంది వద్ద చుండ్రు తగ్గడంలో కూడా ఇది సహాయపడుతుందని అనుభవం చెబుతోంది.
వంటల్లో వినియోగం..గుడ్లను ముందుగా బాగా శుభ్రం చేసి ఉడికిస్తే, ఆ నీటిని వంటల్లో వాడుకోవచ్చు. సూప్‌లు, పప్పులు, కూరలు ఇవన్నింటిలో ఉపయోగిస్తే అదనపు ఖనిజాలు శరీరానికి అందుతాయి. కాల్షియం లోపం ఉన్నవారికి ఇది చిన్న సహజ సప్లిమెంట్‌లా పనిచేస్తుంది. ఇంటి పనుల్లో ఉపయోగం ..పాతకాలంలో ఈ నీటిని పాత్రలు శుభ్రం చేయడానికి కూడా వాడేవారు. ఇందులోని ఖనిజాలు జిడ్డు తొలగించడంలో కొంతవరకు సహాయపడతాయి. ముఖ్యంగా స్టీల్ పాత్రలకు తేలికపాటి మెరుపు ఇస్తుంది. గార్డెనింగ్ చేసే వారికి ఇది బాగా ఉపయోగపడుతుంది. గుడ్లు ఉడికించిన నీటిని కంపోస్ట్‌లో కలిపితే మట్టి పోషకాలు పెరిగి, పంట దిగుబడి మెరుగుపడుతుంది. పెంపుడు జంతువులకు..
చల్లారిన ఈ నీటిని కొద్దిగా పెంపుడు జంతువులకు (కుక్కలు, పిల్లులు) ఇవ్వవచ్చు. అయితే ఉప్పు లేదా ఇతర పదార్థాలు కలిపి ఉడికించిన నీటిని మాత్రం ఇవ్వకూడదు.

తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

## క్రిస్ గేల్ రికార్డుతో పాటు మరో 3 భారీ రికార్డులు బ్రేక్




ఐపీఎల్ 2026లో మరో యంగ్ సెన్సేషన్ తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) బౌలర్లను మైదానం నలుమూలలకూ పరిగెత్తిస్తూ, గుజరాత్ టైటాన్స్ స్టార్ బ్యాటర్ సాయి సుదర్శన్ ఒక అద్భుతమైన సెంచరీ నమోదు చేశాడు. అతను కేవలం ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించడమే కాకుండా, రికార్డులను కూడా బౌండరీ గీతల ఆవలకి పంపి, ఐపీఎల్ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించాడు. క్రిస్ గేల్ వంటి దిగ్గజాల పేరిట ఉన్న రికార్డులను బద్దలు కొట్టాడు సాయి సుదర్శన్. ఈ విధ్వంసక ప్రదర్శన ఇప్పుడు సోషల్ మీడియా వేదికలన్నింటిలోనూ వైరల్ అవుతోంది.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో, సాయి సుదర్శన్ తన ఐపీఎల్ కెరీర్‌లో మూడో సెంచరీ నమోదు చేశాడు. కేవలం 57 బంతుల్లోనే అతను ఈ కీలక మైలురాయిని చేరుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 5 భారీ సిక్సర్లు ఉన్నాయి. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో సెంచరీ సాధించిన ఐదవ బ్యాటర్‌గా సాయి సుదర్శన్ నిలిచాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో, సుదర్శన్ తన మొత్తం పరుగుల సంఖ్యను 7 మ్యాచ్‌లలో కలిపి 235 పరుగులకు చేర్చుకున్నాడు. చివరకు అతను సరిగ్గా 100 పరుగుల వద్ద అవుటైనప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

ఈ మ్యాచ్‌లో సాయి సుదర్శన్ సాధించిన అత్యంత కీలకమైన రికార్డు ఏమిటంటే, ఐపీఎల్ చరిత్రలో 2,000 పరుగుల మైలురాయిని అత్యంత వేగంగా చేరుకున్న ఆటగాడిగా నిలవడం. ఇప్పటివరకు, ఈ రికార్డు యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ (48 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉండేది. అయితే, సాయి సుదర్శన్ కేవలం 47 ఇన్నింగ్స్‌లలోనే ఈ ఘనతను సాధించి, గేల్‌ను రెండవ స్థానానికి నెట్టివేశాడు. ఈ జాబితాలో షాన్ మార్ష్ (52 ఇన్నింగ్స్‌లు) మూడో స్థానంలో ఉన్నాడు. ఈ రికార్డును బట్టి చూస్తే, భవిష్యత్తులో సాయి సుదర్శన్ ఇంకా పెద్ద రికార్డులను బద్దలు కొట్టడం ఖాయమని స్పష్టమవుతోంది.గుజరత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి, సాయి సుదర్శన్ మరొక అరుదైన రికార్డును నెలకొల్పాడు. వీరిద్దరూ కలిసి ఆర్సీబీ పై భారీగా 128 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. విశేషమేమిటంటే, ఐపీఎల్ చరిత్రలో ఈ జోడీకి ఇది ఎనిమిదో సెంచరీ భాగస్వామ్యం కావడం. ఐపీఎల్‌లో అత్యధిక సెంచరీ భాగస్వామ్యాల రికార్డు విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్ పేరిట (10 సార్లు) ఉండగా, కోహ్లీ-గేల్ జోడి (9 సార్లు) రెండో స్థానంలో ఉంది. గిల్-సుదర్శన్ ద్వయం ఎనిమిదోసారి ఈ ఘనతను సాధించి మూడో స్థానాన్ని దక్కించుకుంది.ఆర్సీబీ బౌలర్లపై గుజరాత్ టైటాన్స్ తరపున ఏ వికెట్‌కైనా ఇదే అత్యధిక భాగస్వామ్యంగా నిలిచింది. గిల్, సుదర్శన్ కలిసి నెలకొల్పిన 128 పరుగుల భాగస్వామ్యం గత రికార్డులను పూర్తిగా అధిగమించింది. చిన్నస్వామి స్టేడియం వంటి చిన్న మైదానంలో ఈ ఇద్దరు బ్యాటర్లు చెలరేగిపోవడంతో, గుజరాత్ టైటాన్స్ భారీ స్కోరును నమోదు చేయగలిగింది. సాయి సుదర్శన్ ఫామ్ ఈ సీజన్‌లో గుజరాత్ ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుతోంది.

# తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు



దేశంలో బంగారం, వెండి ధరలలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతున్నాయి. అయితే నిన్న తులం బంగారం ధర రూ. 1,52,950 ఉండగా ఉంది. ఇక నిన్నటితో పోలిస్తే ఈ రోజు మాత్రం అంటే ఏప్రిల్ 25న పెరుగుదల చూడవచ్చు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద ట్రేడవుతోంది.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరల వివరాలు:

హైదరాబాద్ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది.

విజయవాడ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది.

ఢిల్లీ -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,200 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,360 వద్ద కొనసాగుతోంది.

ముంబై -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది.

బెంగళూరు- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది.కోల్‌కతా -- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,050 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,210 వద్ద కొనసాగుతోంది.

## ధోనీ రీఎంట్రీపై వీడని ఉత్కంఠ




చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆటగాడు, దిగ్గజ స్పిన్నర్ ఆర్. అశ్విన్ ధోనీ పునరాగమనంపై చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ సీజన్‌లో ధోనీ కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడే అవకాశం ఉందని అశ్విన్ జోస్యం చెప్పడం గమనార్హం. ఒక ఇంటర్వ్యూలో భాగంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ధోనీ ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే పూర్తి సీజన్ ఆడటం కష్టమని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం ధోనీ లేని లోటును సంజూ శాంసన్ వికెట్ కీపర్‌గా భర్తీ చేస్తున్న సంగతి తెలిసిందే.ఇంపాక్ట్ ప్లేయర్‌గా కాకుండా వికెట్ కీపర్‌గానే..

ధోనీ కేవలం బ్యాటింగ్‌కు మాత్రమే పరిమితమై 'ఇంపాక్ట్ ప్లేయర్'గా వస్తారనే ప్రచారానికి మైఖేల్ హస్సీ తెరదించాడు. ధోనీ జట్టులోకి వస్తే అది వికెట్ కీపర్ బాధ్యతలతో కూడిన పూర్తి స్థాయి ఆటగాడిగానే ఉంటుందని ఆయన స్పష్టం చేశాడు. జట్టులో సంజూ శాంసన్, కార్తీక్ శర్మ వంటి ప్రత్యామ్నాయాలు ఉన్నప్పటికీ, స్టంప్స్ వెనుక ధోనీ ఉండటమే జట్టుకు కొండంత అండ అని హస్సీ పేర్కొన్నాడు. నెట్స్ ప్రాక్టీస్‌లో ధోనీ ఇప్పటికే వికెట్ కీపింగ్ సాధన మొదలుపెట్టడం సానుకూల అంశం.

అసలు సమస్య రన్నింగ్ మధ్యలోనే..!

ధోనీ బ్యాటింగ్ లేదా కీపింగ్‌లో ఎటువంటి ఇబ్బంది పడటం లేదని, కానీ వికెట్ల మధ్య పరిగెత్తడమే ప్రధాన సమస్యగా మారిందని కోచ్ వివరించాడు. కండరాల నొప్పుల కారణంగా వేగంగా ఒకటి, రెండు పరుగులు తీయడం ధోనీకి సవాలుగా మారింది. మ్యాచ్ జరుగుతున్నప్పుడు వచ్చే ఒత్తిడిని తట్టుకునేలా ఆయన కండరాలు సిద్ధంగా ఉండాలని, అందుకోసం ధోనీ తీవ్రంగా శ్రమిస్తున్నారని హస్సీ తెలిపాడు. నెట్స్ లో ఆయన బ్యాటింగ్ అద్భుతంగా ఉందని, అయితే 100 శాతం ఫిట్‌నెస్ సాధించిన తర్వాతే మైదానంలోకి దిగుతారని యాజమాన్యం వెల్లడించింది.

ప్రస్తుతం పట్టికలో ఐదో స్థానంలో ఉన్న చెన్నైకి ధోనీ అనుభవం ఎంతో అవసరం. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌కు కూడా ఆయన దూరంగా ఉండటం అభిమానులను నిరాశపరిచింది. అయితే, వచ్చే కొన్ని మ్యాచ్‌ల్లో ఆయన తిరిగి మైదానంలో కనిపిస్తారని జట్టు యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. 'థాలా' తన మార్క్ ఫినిషింగ్‌తో అభిమానులను ఎప్పుడు అలరిస్తారో వేచి చూడాలి.

## పేటీఎంకు బిగ్ షాక్..! లైసెన్స్ రద్దు..




డిజిటల్ పేమెంట్స్ రంగంలో ప్రముఖ సంస్థగా ఎదిగిన పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. =దీ× తీసుకున్న తాజా నిర్ణయాలతో ఆ బ్యాంక్ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడింది. బ్యాంకింగ్ నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన ఆర్‌బిఐ, పేమెంట్స్ బ్యాంక్ కార్యకలాపాలపై కఠిన ఆంక్షలు విధించింది. సెంట్రల్ బ్యాంక్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ఆ బ్యాంక్ నిర్వహణ, ఆపరేషన్లు ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా లేవని తేలింది.

అలాగే పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్‌కు సంబంధించిన కీలక షరతులను పాటించడంలో విఫలమైందని ఆర్‌బిఐ పేర్కొంది. ఈ నేపథ్యంలో కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపై ఇప్పటికే అమల్లో ఉన్న నిషేధాన్ని కొనసాగిస్తూ, మరిన్ని పరిమితులు విధించారు. ఇప్పటికే గతంలో కూడా ఆర్‌బిఐ ఈ బ్యాంక్‌పై పలు చర్యలు తీసుకుంది. ముఖ్యంగా 2022 మార్చి 11 నుంచి కొత్త కస్టమర్లను చేర్చుకోవడాన్ని నిలిపివేయడం, అలాగే ఖాతాల్లో డిపాజిట్లు, వాలెట్ టాప్-అప్‌లు వంటి సేవలపై పరిమితులు విధించడం జరిగింది. తాజా నిర్ణయాలతో ఈ ఆంక్షలు మరింత కఠినమయ్యాయి. ఈ పరిణామాలతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. ముఖ్యంగా ఈ బ్యాంక్ సేవలను వినియోగిస్తున్న లక్షలాది కస్టమర్లపై దీని ప్రభావం పడే అవకాశం ఉంది. అయితే వినియోగదారుల నిధుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఆర్‌బిఐ తగిన చర్యలు తీసుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌కు ఆర్‌బిఐ భారీ ఎదురుదెబ్బ తగిలించింది. బ్యాంకింగ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆర్‌బిఐ కఠిన ఆంక్షలు విధించింది. ఇది బ్యాంక్ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. డిజిటల్ చెల్లింపులు, లక్షలాది కస్టమర్ల నిధుల భద్రత, బ్యాంక్ భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితి నెలకొంది.

## బుమ్రా, సూర్యకుమార్‌లపై వేటు?



వాంఖడే స్టేడియంలో జరిగిన 33వ మ్యాచ్‌లో చెన్నై నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించడంలో ముంబై ఘోరంగా విఫలమైంది. కేవలం 104 పరుగులకే కుప్పకూలి 103 పరుగుల భారీ తేడాతో ఓటమిని చవిచూసింది. ఈ సీజన్‌లో ఆడిన ఏడు మ్యాచ్‌లలో ఇది ఐదో ఓటమి. దీనివల్ల ముంబై ప్లేఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. జట్టును తిరిగి గాడిలో పెట్టేందుకు హార్దిక్ పాండ్యా సమూల మార్పులు చేయాలని భావిస్తున్నాడు.కెప్టెన్ హార్దిక్ పాండ్యా కీలక వ్యాఖ్యలు మ్యాచ్ ముగిసిన అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో హార్దిక్ మాట్లాడుతూ జట్టు కూర్పుపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. జట్టులో మార్పులు ఉంటాయా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, "మేం తిరిగి వెళ్లి గతాన్ని సమీక్షించుకోవాలి. భవిష్యత్తులో ఏం చేయాలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. మాకు కొన్ని రోజుల సమయం ఉంది, జట్టు ప్రయోజనాల దృష్ట్యా ఉత్తమమైన నిర్ణయాలు తీసుకుంటాం" అని పేర్కొన్నాడు. ఏ ఒక్కరి పేరును నేరుగా ప్రస్తావించకపోయినా, సీనియర్ ఆటగాళ్ల స్థానాలకు ముప్పు పొంచి ఉందనే సంకేతాలిచ్చాడు.ఫామ్ కోల్పోయిన స్టార్ ఆటగాళ్లు..భారత జట్టు ప్రపంచకప్ విజయంలో కీలక పాత్ర పోషించిన జస్ప్రీత్ బుమ్రా, ఈ ఐపీఎల్ సీజన్‌లో తన మార్క్ చూపించలేకపోతున్నాడు. ఏడు ఇన్నింగ్స్‌లలో కేవలం రెండు వికెట్లు మాత్రమే తీసి, భారీగా పరుగులు సమర్పించుకుంటున్నాడు. మరోవైపు, 'మిస్టర్ 360' సూర్యకుమార్ యాదవ్ సైతం బ్యాటింగ్‌లో తడబడుతున్నాడు. ఏడు మ్యాచ్‌ల్లో కేవలం 156 పరుగులు మాత్రమే చేయడం అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. వీరిద్దరి వైఫల్యం జట్టు విజయావకాశాలను దెబ్బతీస్తోంది. కఠిన సవాళ్లు..ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉన్న ముంబై, ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే మిగిలిన ఏడు మ్యాచ్‌లలో కనీసం ఆరింటిలో విజయం సాధించాల్సి ఉంది. రన్ రేట్ కూడా ఉండటం జట్టుకు మరో ఆందోళనకర అంశం. ఏప్రిల్ 29న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగబోయే తదుపరి మ్యాచ్ ముంబైకి జీవన్మరణ సమస్యగా మారింది. ఈ మ్యాచ్‌లో కొత్త వ్యూహాలతో, మార్పులు చేసిన జట్టుతో బరిలోకి దిగాలని యాజమాన్యం యోచిస్తోంది.

## రూ. 10 పెట్టుబడి.. రూ. 90 లాభం.. గాజుల వ్యాపారంతో కాసుల వర్షం



మహిళల అలంకరణలో గాజులకు ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది. పండుగలు, పెళ్లిళ్లు లేదా బతుకమ్మ వంటి వేడుకలు వచ్చాయంటే చాలు, గాజుల సందడి మామూలుగా ఉండదు. అయితే, కేవలం గాజులు అమ్మడమే కాకుండా, కొంచెం క్రియేటివిటీ జోడిస్తే తక్కువ పెట్టుబడితో అద్భుతమైన లాభాలు గడించవచ్చు. కేవలం రూ. 10-20 విలువ చేసే సాధారణ గాజులను రూ. 150 వరకు విక్రయించే టాప్ 5 బిజినెస్ ఐడియాలు ఇక్కడ ఉన్నాయి. 1. బ్రైడల్ మేక్ఓవర్:నేటి కాలంలో పెళ్లికూతుర్లు తమ డ్రెస్ కలర్‌కు మ్యాచ్ అయ్యే గాజుల కోసం ఎంతైనా ఖర్చు చేస్తున్నారు. సాదా గాజులకు కుందన్లు, లట్కన్లు, వెల్వెట్ క్లాత్ జోడించి 'బ్రైడల్ సెట్'గా మార్చండి. రూ. 50 ముడిసరుకుతో తయారైన సెట్‌ను మార్కెట్‌లో రూ. 500 పైనే విక్రయించవచ్చు.

2. ఆర్టిస్టిక్ హ్యాండ్-పెయింటెడ్ గాజులు: మీకు డ్రాయింగ్ లేదా పెయింటింగ్‌లో ప్రవేశం ఉంటే, సాదా గాజులపై మధుబని కళను లేదా ఫ్లవర్ డిజైన్లను వేయండి. ఇవి ప్రీమియం ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌గా మారుతాయి. బొటిక్‌లు, ఎగ్జిబిషన్లలో ఇలాంటి హ్యాండ్-మేడ్ గాజులకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. 3. గాజుల అద్దె సర్వీస్:పెద్ద నగరాల్లో ఇప్పుడు 'రెంటల్ సర్వీస్' చాలా పాపులర్. ప్రతి ఫంక్షన్‌కు వేల రూపాయలు పెట్టి కొనే బదులు, రూ. 100-200 ఇచ్చి అద్దెకు తీసుకోవడానికి మహిళలు ఆసక్తి చూపుతున్నారు. ఒక చిన్న 'గాజుల బ్యాంక్' ప్రారంభించి, రకరకాల కలర్ సెట్లను అద్దెకు ఇవ్వడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చు. 4. కస్టమైజ్డ్ నేమ్ గాజులు: గాజులపై తమ పేరు లేదా భర్త ఇద్దెకు ఇవ్వడం ద్వారా స్థిరమైన ఆదాయం ఎరు ఉండాల ని చాలామంది కోరుకుంటారు. పూస లు లేదా మెరుపులను జోడించి పేర్లను డిజైన్ చేయండి. పుట్టినరోజులు, యానివర్సరీలకు ఇవి బెస్ట్ గిఫ్ట్ ఆప్షన్స్. ఆర్డర్ ఇచ్చి మరీ తయారు చేయించుకునే వారు ఈ రోజుల్లో చాలా మంది ఉన్నారు. 5. రీసైకిల్డ్ ఎకో-ఫ్రెండ్లీ జ్యువెలరీ: పగిలిన లేదా పాత గాజులను పారేయకుండా వాటిని అందంగా డిజైన్ చేసి చెవిపోగులు, హారాలుగా మార్చండి. 'ఎకో-ఫ్రెండ్లీ' ట్యాగ్‌తో ఈ వ్యాపారం చేస్తే గ్రీన్ స్టార్టప్‌గా మంచి పేరు వస్తుంది. దీనికి పెట్టుబడి దాదాపు జీరో. వ్యాపార సక్సెస్ సూత్రాలు:ప్యాకేజింగ్: గాజు ఎంత తక్కువ ధరదైనా, అది అందమైన బాక్స్‌లో ఉంటే దాని విలువ పెరుగుతు ంది.లోకల్ నెట్‌వర్క్: మీ ఏరియాలోని బ్యూటీ పార్లర్లు, బొటిక్‌లతో ఒప్పందం చేసుకోండి. డిజిటల్ మార్కెటింగ్: మీ డిజైన్లను రీల్స్‌గా తీసి ఇన్‌స్టాగ్రామ్,




## త్రిష అంటే ఆ మాత్రం ఉంటుందిలే..!

దక్షిణ భారత సినీ రంగంలో రెండు దశాబ్దాలుగా అగ్ర నాయికగా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ జీవనశైలి ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. చెన్నైలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో ఉన్న ఆమె నివాసం సెలబ్రిటీల ఇళ్లంటే ఉండే హంగూ ఆర్భాటాలకు భిన్నంగా, ఎంతో ప్రశాంతంగా మరియు హుందాగా ఉంటుంది. ఆమె వ్యక్తిత్వానికి అద్దం పట్టే ఆ ఇంటి విశేషాలు చూద్దాం.చెన్నైలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన సీనోటాఫ్ రోడ్ (తేనాంపేట)లో త్రిష నివాసం ఉంది. అనేకమంది ప్రముఖులు నివసించే ఈ ప్రాంతం భద్రతకు మరియు గోప్యతకు మారుపేరు. దాదాపు పది కోట్ల రూపాయల విలువైన ఈ ఇల్లు ఆధునిక ఆర్కిటెక్చర్ మరియు దక్షిణ భారత సంప్రదాయ శైలుల కలయికగా ఉంటుంది. ఇక్కడ విలాసాల కంటే కూడా సౌకర్యానికి, వ్యక్తిగత అభిరుచులకు త్రిష ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు.

ఇంటీరియర్స్..త్రిష ఇంటి లోపలి భాగాలు ఎంతో విశాలంగా ఉంటాయి. లివింగ్ ఏరియాలో పెద్ద కాఫీ టేబుల్ చుట్టూ అమర్చిన సోఫాలు ఆధునిక హంగులను ప్రతిబింబిస్తాయి. ఇంటి అలంకరణలో రిచ్ టాన్ లెదర్ కోచ్‌లు, రస్ట్ మరియు గోల్డ్ రంగుల డబుల్ లేయర్ కర్టెన్లు ఒక వెచ్చని అనుభూతిని ఇస్తాయి. అలాగే, పెద్ద కిటికీల ద్వారా వచ్చే సహజమైన వెలుతురు ఇంటికి కొత్త కళను అద్దుతుంది. కేవలం ఒకే డిజైన్ థీమ్‌కు కట్టుబడకుండా, ఎప్పటికప్పుడు తన మూడ్‌కు అనుగుణంగా మార్పులు చేసుకునే సౌలభ్యం ఉండటం ఈ ఇంటి ప్రత్యేకత.నిరాడంబరమైన జీవనశైఉ ంచుకోవడానికే ఇష్టపడతారు. ఆమె కెరీర్ లాగే ఆమె ఇల్లు కూడా ఒక ప్రత్యేకమైన ముద్రను కలిగి ఉంది.త్రిష నివాసం చూస్తే మనకు ఒక విషయం స్పష్టమవుతుంది. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా, మనం నివసించే ఇల్లు మాత్రం మన మనసుకు నచ్చినట్లుగా, ప్రశాంతంగా ఉండాలని ఆమె నిరూపించారు. ధర కంటే కూడా డిజైన్ సెన్స్, వ్యక్తిగత స్పర్శే ఆ ఇంటికి అసలైన



## ఆ సమయంలో చావు వరకు వెళ్ళివచ్చా

రేణూ దేశాయ్.. పరిచయం అక్కర్లేని పేరు. నటిగా చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు రేణూ దేశాయ్. ఇటీవలే సినిమాల్లో రీ ఎంట్రీ ఇచ్చిన రేణూ దేశాయ్ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నారు. సినిమాలతో పాటు సామజిక సమస్యల పై గొంతు విప్పుతూ ఉంటారు రేణూ.. సోషల్ మీడియా వేదికగా ఆమె ఎన్నో సమాజంలో జరిగే ఎన్నో విషయాల పై ప్రశ్నలు విసరడంతో పాటు తన అసహనాన్ని కూడా వ్యక్తం చేశారు. అంతే కాదు తన పై తన ఫ్యామిలీ పై నెగిటివ్ కామెంట్స్ చేసే వారికి తనదైన స్టైల్ లో కౌంటర్లు ఇస్తుంటారు రేణూ దేశాయ్. తాజాగా రేణూ దేశాయ్ టీవీ9 కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.ఈ ఇంటర్వ్యూలో మనుషులంటే తనకు ఎందుకు విరక్తి కలిగిందో ఆమె వివరించారు. ఆన్‌లైన్‌లో తనకు రక్షణ అవసరమని, వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవడం కష్టంగా మారిందని ఆమె పేర్కొన్నారు. అలాగే తన ఆరోగ్య సమస్యల గురించి, బరువు పెరగడానికి గల కారణాలను వివరించి, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. రేణూ దేశాయ్ తన గుండె సమస్యకు చికిత్సగా బీటా-బ్లాకర్స్ అనే మందులను వాడాల్సి వచ్చిందని తెలిపారు. ఈ మందులు బరువు పెరిగేలా చేస్తాయని, శరీర జీవక్రియను మందగింపజేస్తాయని రేణు దేశాయ్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ మందులను వాడక తప్పలేదని, అప్పట్లో తనకు వేరే మార్గం లేదని ఆమె స్పష్టం చేశారు.బీటా-బ్లాకర్స్ ప్రభావంతో తన శరీరం బాగా ఉబ్బిపోయిందని, గతంలో తాను పాల్గొన్న అనేక ఇంటర్వ్యూలలో ఈ ఉబ్బరం స్పష్టంగా కనిపించిందని రేణు దేశాయ్ గుర్తు చేసుకున్నారు. ఆతర్వాత సహజ వైద్య విధానాల వైపు మొగ్గు చూపి, ఆ తర్వాత శస్త్రచికిత్స చేయించుకున్నానని వివరించారు. ఈ ప్రక్రియలన్నీ తన ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపాయని, కానీ ఇప్పుడు కోలుకుంటున్నానని తెలిపారు. అలాగే తన అపెండిక్స్ సర్జరీ గురించి మాట్లాడుతూ.. చివరి నిమిషంలో ఆసుపత్రికి వెళ్లడంతో, కొన్ని గంటలు ఆలస్యమైతే ప్రాణాలు కోల్పోయి ఉండేదానిని అని వైద్యులు చెప్పారని రేణు దేశాయ్ తెలిపారు. ఆమె శరీరంలో తీవ్రమైన నొప్పి మొదలై, ఉన్నట్టుండి ఒక్కసారిగా కుప్పకూలిపోయారట. వైద్య



## ధనుష్ 'కర' తెలుగు టీజర్ అద్దిరిపోయింది

అని ఓ యువకుడు తన బాధను వ్యక్తం చేస్తున్నాడు. ఇంతకీ కరసామి మీద పడ్డ మచ్చ ఏంటి? అతను తనకు ఎదురైన సమస్యను ఎలా దాటి తనపై పడ్డ మచ్చను తుడుచుకున్నాడు.. అనేది తెలుసుకోవాలంటే వెర్సటైల్ స్టార్ ధనుష్ హీరోగా నటించిన 'కర' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. ఏప్రిల్ 30న ఈ సినిమా రిలీజ్ అవుతోంది. కుష్మిత గణేష్ సమర్పణలో డా. ఇషారి కె. గణేష్ నిర్మించిన చిత్రం 'కర'. ఈ మూవీకి విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను ఏప్రిల్ 30న తెలుగు రాష్ట్రాల్లో విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ బ్యానర్ మీద సిహెచ్ సతీష్ కుమార్, రాజేష్ కుమార్ బొబ్బర రిలీజ్ చేస్తున్నారు.ధనుష్‌కి జోడీగా మమితా బైజు నటించింది. తాజాగా ఈ సినిమా తెలుగు టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చాలా ఇంటెన్స్‌గా ఉంది. టైటిల్ పాత్రలో నటించిన ధనుశ్.. పాత్రలో చాలా వేరియేషన్స్ కనిపిస్తున్నాయి. ఓ వైపు సమస్యను ఎదుర్కొనే యువకుడిగా, మరో వైపు భావోద్వేగాలు కలగలిసిన వ్యక్తిగా ఓ పరిణితిగల పాత్రలో మెప్పించబోతున్నారనే విషయం స్పష్టమవుతోంది. తనదైన స్టైల్లో ధనుష్ పాత్రలో ఒదిగిపోయారనేది టీజర్‌లో తెలుస్తోంది.డిఫరెంట్ ప్రమోషనల్ స్ట్రాటజీస్‌తో ఇప్పటికే సినిమాపై అంచనాలు పెరుగుతూ వస్తున్నాయి. రీసెంట్‌గా విడుదల చేసిన పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. యంగ్ మ్యూజిక్ సెన్సేషనల్ జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తోన్న ఈ థేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. త్వరలోనే ట్రైలర్‌ను విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## 30ఏళ్లుగా పెట్టుకున్న రూల్ బ్రేక్



బాలీవుడ్ అందాల భామ కాజోల్ తన 30 ఏళ్ల సినీ కెరీర్‌లో పెట్టుకున్న ఒక నిబంధనను ఇటీవల బ్రేక్ చేయడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. 'ద ట్రయల్' వెబ్ సిరీస్‌లో భాగంగా ఆమె లిప్ లాక్ సీన్ సోషల్ మీడియాతో పాటు బాలీవుడ్ ఇండస్ట్రీలోనూ హాట్ టాపిక్ గా మారింది. దీని పై తాజాగా కాజోల్ స్పందించింది. కాజోల్ 1992లో 'బేఖుడి' సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. అప్పటి నుండి దాదాపు మూడు దశాబ్దాల పాటు ఆమె ఒక రూల్‌ను పాటించారు. అదే "నో కిస్సింగ్ పాలసీ". తెరపై ముద్దు సన్నివేశాల్లో నటించడానికి ఆమె ఎప్పుడూ ఇంట్రెస్ట్ చూపలేదు. అయితే, ఓటీటీ డెబ్యూ సిరీస్ 'ద ట్రయల్' కోసం ఆమె ఈ రూల్‌ను పక్కన పెట్టారు. కాజోల్ 1992లో 'బేఖుడి' సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. అప్పటి నుండి దాదాపు మూడు దశాబ్దాల పాటు ఆమె ఒక రూల్‌ను పాటించారు. అదే "నో కిస్సింగ్ పాలసీ". తెరపై ముద్దు సన్నివేశాల్లో నటించడానికి ఆమె ఎప్పుడూ ఇంట్రెస్ట్ చూపలేదు. అయితే, ఓటీటీ డెబ్యూ సిరీస్ 'ద ట్రయల్' కోసం ఆమె ఈ రూల్‌ను పక్కన పెట్టారు.లిప్ లాక్ సీన్‌పై కాజోల్ వివరణ ఇచ్చారు. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఈ సీన్ గురించి ఆమె మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు..నేను కేవలం స్క్రిప్ట్ డిమాండ్ మేరకే ఆ నిర్ణయం తీసుకున్నాను. ఆ పాత్రలోని భావోద్వేగాలను పండించడానికి ఆ సీన్ అవసరమని అనిపించింది అని ఆమె చెప్పుకొచ్చింది. లిప్ లాక్ సీన్‌పై కాజోల్ వివరణ ఇచ్చారు. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఈ సీన్ గురించి ఆమె మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు..నేను కేవలం స్క్రిప్ట్ డిమాండ్ మేరకే ఆ నిర్ణయం తీసుకున్నాను. ఆ పాత్రలోని భావోద్వేగాలను పండించడానికి ఆ సీన్ అవసరమని అనిపించింది అని ఆమె చెప్పుకొచ్చింది. ఒక నటిగా పాత్రకు న్యాయం చేయడమే తన ప్రాధాన్యత అని, అనవసరమైన గ్లామర్ కోసం తాను ఆ పని చేయలేదని స్పష్టం చేశారు. అలాగే షూటింగ్ సమయంలో చిత్ర బృందం తనను చాలా గౌరవంగా చూసుకున్నారని, ఆ సీన్ చిత్రీకరణలో ఎటువంటి ఇబ్బంది కలగలేదని ఆమె తెలిపారు.ఒక నటిగా పాత్రకు న్యాయం చేయడమే తన ప్రాధాన్యత అని, అనవసరమైన గ్లామర్ కోసం తాను ఆ పని చేయలేదని స్పష్టం చేశారు. అలాగే షూటింగ్ సమయంలో చిత్ర బృందం తనను చాలా గౌరవంగా చూసుకున్నారని, ఆ సీన్ చిత్రీకరణలో ఎటువంటి ఇబ్బంది కలగలేదని ఆమె తెలిపారు.

## హైదరాబాద్‌లో జరిగిన రియల్ గ్యాంగ్ రేప్ స్టోరీ



ఈ మధ్యన నిజ జీవిత సంఘటనల ఆధారంగా సినిమాలు, వెబ్ సిరీస్ లు తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. అలాగే ప్రముఖ వ్యక్తుల జీవిత కథల ఆధారంగా బయోపిక్ లు వస్తున్నాయి. ఆడియెన్స్ కూడా రియల్ స్టోరీలను చూసేందుకు బాగా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ఇప్పుడు మనం మాట్లాడుకోబోయే సినిమా కూడా ఒక రియల్ స్టోరీనే. 2022లో హైదరాబాద్ లో జరిగిన ఒక రియల్ లైఫ్ గ్యాంగ్ రేప్ ఇన్సిడెంట్ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. చదువులో టాపర్ అయిన ఓ పెద్దింటి అమ్మాయి ఓరోజు తన మిత్రురాలు ఓ పబ్ పార్టీకి పిలవడంతో తల్లిదండ్రుల అనుమతితో ఆ పార్టీకి వెళ్తుంది. అయతే అక్కడ ఆమెకు చేదు అనుభవం ఎదురవుతుంది. డ్రగ్స్ మత్తులో కొందరు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడతారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన బంజారా హిల్స్ రేప్ కేసు ఆధారంగా స్టార్ డైరెక్టర్ గుణశేఖర్ తెరకెక్కించిన ఈ సినిమా పేరు యుఫోరియా. ఫిబ్రవరి 6న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాలో సీనియర్ నటి భూమిక చావ్లా కీలక పాత్ర పోషించింది. అలాగే ధురంధర్, ధురంధర్ 2 సినిమాలతో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న సారా అర్జున్ నటించింది. అలాగే విఘ్నేష్, గౌతమ్ మీనన్, రవి ప్రకాశ్, కల్పలత, లిఖిత తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు.

## ఇవాళే ఓటీటీలోకి వచ్చేసిన ప్రేమమ్ హీరో రీసెంట్ బ్లాక్ బస్టర్ మూవీ ..



ఎప్పటిలాగే ఈ శుక్రవారం (ఏప్రిల్ 24) ఓటీటీలోకి కూడా పలు కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ లు వచ్చేశాయి. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడం, మలయాళం భాషలకు చెందిన కొత్త సినిమాలు, డబ్బింగ్ మూవీస్ డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్స్ పై సందడి చేస్తున్నాయి. ఇందులో ఒక మలయాళం పొలిటికల్ థ్రిల్లర్ మూవీ కూడా ఉంది. (ప్రేప్రిల్ 24) నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కేరళ రాజకీయాల చుట్టూ ఈ సినిమా తిరుగుతుంది. ముఖ్యమంత్రిగా వర్గీస్, నిజాయితీపరుడైన నాయకుడిగా పేరు తెచ్చుకుంటాడు. అయితే వర్గీస్ పెద్ద కొడుకు జాన్ (నివిన్ పౌలీ) మాత్రం రాజకీయాలకు దూరంగా ఉంటూ ఐటీ ఉద్యోగం చేస్తుంటాడు. మరో కుమారుడు టోబిన్, తండ్రి అయితే వర్గీస్ తనని లైంగికంగా వేధించాడని నిశా అనే మహిళ ఆరోపణలు చేస్తుంది. దీంతో ముఖ్యమంత్రి పదవికి వర్గీస్ రాజీనామా చేస్తాడు. అయితే తండ్రిపై పడిన మచ్చను చెరిపేసేందుకు జాన్ రంగంలోకి దిగుతాడు. ఈ క్రమంలోనే అతనికి షాకింగ్ నిజాలు తెలుస్తాయి. మరి తండ్రిలాగే పాలిటిక్స్ లోకి అడుగు పెట్టిన జాన్ కు ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయన్నదే ఈ సినిమా కథ.


Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.